ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



గుంటూరు జిల్లా వార్తలు

3 గురువారం 4 జూలై 2024



ఎన్నాళ్లకెన్నాళ్లకు..



- జీతాలు, పెన్షన్లు ఖాతాల్లో పడ్డాయ్...
- నిన్న ఉపాధ్యాయులకు.. నేడు పెన్షనర్లకు
- వైసీపీ ప్రభుత్వంలో పడ్డ కష్టాలకు విముక్తి
- ఎన్‌డీఏ ప్రభుత్వంపై ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు హర్షం

గుంటూరు(విద్య), పిడుగురాళ్ల, జూలై 3: దాదాపు నాలుగున్నర సంవత్సరాల తరువాత ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లలో జోష్ నెల కొంది. ఎన్డీఏ ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయు లకు మంగళవారం, పెన్షనర్లకు బుధవారం వారి ఖాతా ల్లోడబ్బులు జమచేయడంతో వారు హర్షాతి రేకం వ్యక్తం చేస్తున్నారు. ఒక విధంగా వారి కుటుంబాల్లో నాలు గున్నర ఏళ్ళతరువాత పండుగ వాతావరణం నెల కొంది. ఉమ్మడి జిల్లాలో ఉద్యోగ, ఉపాధ్యాయు లు, సచివాలయ ఉద్యోగులు, రెవెన్యూ,పోలీసుతోపాటు వివిధ శాఖల రెగ్యులర్, కాంట్రాక్టు కలిపి దాదాపు 30 వేలకుపైనే ఉంటారని సంఘాల నాయకులు చెబుతున్నారు. మరో 25 వేల మందికి పైగా పెన్షనర్లు ఉంటారు. ఇందులో గ్రూపు -4 క్యాడర్ జిల్లా స్థాయి అధికారి వరకు అందరూ వేతనంపైనే ఆధార పడి ఉన్నారు. అయితే గడిచిన నాలుగున్నర సంవత్సరాల్లో ఏనెల కూడా జీతం ఒకటి నుంచి 5లోపు పడిన దాఖలాలు లేవు. నెల సగం గడిచన తరువాతే జీతాలు అందుకోవడం, ఒక్కోసారి నెలా ఖరులో సైతం కొన్నిశాఖల ఉద్యోగులు జీతాలు తీసుకున్నారు. దీంతో అనేక మంది ఆర్థిక ఇబ్బందులు పడ్డారు. తాజాగా జులై 3లోపు దాదాపు ఉద్యోగులు, పెన్షనర్ల ఖాతాల్లో డబ్బులు పడడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పెన్షనర్ల హర్షం..

ఉద్యోగ,ఉపాధ్యాయులు,పెన్షనర్లకు మూడులోగా ప్రభుత్వం జీతా లు, పెన్షన్లు చెల్లించడం పట్ల పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు అధ్యక్షులు డి వెంకటేశ్వర్లు, కార్యదర్శి జి ప్రభుదాస్ హర్షం వ్యక్తం చేశారు. పెన్షన్‌పై అనేక జీవితాలు ఆధారపడి ఉం టాయని, వైద్య ఖర్చులు, కుటుంబ ఖర్చులకు విశ్రాంత ఉద్యో గులకు ప్రభుత్వం ఇచ్చే పెన్షన్ ఆధారమని గతంలో సక్రమంగా చెల్లించే వారుకాదని, తాజాగా ఎన్డీయే ప్రభుత్వం చెల్లింపులు సకాలంలో చేయడంపై హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.

కుటుంబ బడ్జెట్ తల్లకిందులు..

నాటి వైసీపీ ప్రభుత్వ హయంలో ఉద్యోగ, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు సకాలంలో జీతా లు రాకపోవడంతో అనేక కుటుంబాల్లో బడ్జెట్ తల్లకిందులైంది. ఇంటి ఖర్చులతో పాటు, పిల్లల చదువులు, ఫీజులు చెల్లిం పులు, ఇంటి అద్దెలు, గృహ, వాహనాలకు తీసుకున్న రుణాల చెల్లింపునకు అవసర మైన ఈఎంఐల చెల్లింపు, వైద్యఖర్చులు ఇలా అనేక విధాలైన ఖర్చులకు అప్పులు చేయాల్సిన దుస్థితి నెలకొంది. కొన్నిసార్లు ఈఎంఐల చెల్లించక భారీ మొత్తం పెనాల్టీ లు ఉద్యోగులు చెల్లించారు. మరోవైపు వైద్య ఖర్చులకు నిధులు లేక ఇబ్బందులు పడ్డారు. మరోవైపు హెల్త్ స్కీమ్ సక్రమంగా అమలు అయ్యేది కాదు. ఆస్పత్రులకు సకా లంలో బకాయిలు చెల్లించక పోవడంతో హెల్త్‌స్కీమ్ ఉన్నా డ బ్బులు చెల్లించాల్సిన పరిస్థితి నెలకొంది.

సకాలంలో జీతాలు జమ



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే ఉద్యోగ, ఉపాధ్యాయుల జీతాల చెల్లిం పులు సకాలంలో జమయ్యాయి. ఇది కూటమి ప్రభుత్వానికే సాధ్యమైంది. గతంలో జీతాల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉండేది. ఈ నెల గతం లోలా ఎదురు చూడకుండానే జీతాలు ఖాతాలో జమయ్యాయి. - **విజయసారథి, యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి**

ఆనందంలో ఉద్యోగులు



గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్లగా జీతాల కోసం రోజుల తరబడి ఎదురుచూడాల్సి వచ్చే ది. ఇంటి ఖర్చులు, బ్యాంక్ రుణా ల చెల్లింపునకు నానా ఇబ్బందు లు పడ్డాం. టీడీపీ కూటమి ప్ర భుత్వం ఏర్పడిన నెల మొదటి వారంలోనే జీతాలు జమకావ డంతో ఉద్యోగ, ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

- చల్లగుండ్ల శ్రీనివాసరావు, ఎస్‌జీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు

వడ్డీల భారం తగ్గుతుంది



టీడీపీ ప్రభుత్వం ఏర్పడిన నెల మొదటి వా రంలోనే జీతాలు పడటంతో వడ్డీల భారం త ప్పుతుంది. ఇప్పటిదాకా జీతాల చెల్లింపు ఆల స్యం కావడంతో బ్యాంక్‌లు, ఇతర ఫైనాన్స్‌ల భారం పెనుభారంగా మారింది. ఇప్పటి నుంచి సకాలంలో జీతాలు చెల్లింపులు ఉంటాయన్న భరోసా ఎంతో ఊతమిచ్చినట్లుగా ఉంది.

- శ్రీలక్ష్మి, ఉపాధ్యాయురాలు, పిడుగురాళ్ల

ఆగని గ్రానైట్ దందా

- గుట్టుగా అక్రమ రవాణా
- జీరోపై రాష్ట్ర సరిహద్దులు దాటిస్తున్నారు
- ప్రభుత్వ ఆదాయానికి పెద్ద ఎత్తున గండి

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

గ్రానైట్ అక్రమ రవాణా గుట్టుగా సాగు తోంది. నాగార్జున సాగర్, నార్కెట్‌పల్లి రెం డు రహదారుల్లో రాత్రి వేళ పెద్ద ఎత్తున గ్రానైట్ లారీలు రాష్ట్ర సరిహద్దులు దాటిపోతున్నాయి. అడిగేవారు ఉం డరు.. అడ్డుకునే వారు ఉండరు.. వే బిల్లు అక్కరలేదు. ప్రభుత్వంకు రూపాయి కూడా పన్ను చెల్లించ కుండా గ్రానైట్‌ను జిల్లా మీదుగా తరలిస్తున్నారు. ప్రభుత్వ ఆదా యానికి కోట్లల్లో గండి పడుతోంది.

- చిలకలూరిపేట, నరసరావు పేట, ప్రకాశం జిల్లా సంతమాగు లూరు, చీమకుర్తి, బల్లికురవ మండ లాల పరిధిలో గ్రానైట్ పరిశ్రమలు, క్వారీలు ఉన్నాయి. అయ ప్రాంతాల నుం చి ప్రతి రోజు పెద్దఎత్తున గ్రానైట్ ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నారు. తెలంగాణ, మహారాష్ట్ర, గుజరాత్ తదితర రాష్ట్రాలకు గ్రానైట్ ఎగు మతి చేస్తున్నారు. పల్నాడు జిల్లా గుండా రాష్ట్ర సరి హద్దులు దాటే గ్రానైట్‌కు మాత్రం వే బిల్లులు ఉం డవు, వీరు పన్ను కూడా చెల్లించాల్సిన అవసరం లేదు. జీరో పైనే లారీలకు లారీల గ్రానైట్‌ను రాష్ట్ర సరిహద్దు దాటిస్తున్నారు. ఈ అక్రమ గ్రానైట్ దందా రాత్రి వేళల్లో యథేచ్ఛగానే సాగుతోంది. ఈ అక్రమ రవాణా కోసం ఒక పెద్ద నెట్‌వర్క్ పనిచేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంపై పన్నుల శాఖ అధికారులు కన్నెత్తి చూడటం లేదు.



- కోటప్పకొండ మీదుగా నరసరావుపేట బైపాస్ రోడ్డుకు రాత్రి వేళ గ్రానైట్ లారీలు చేరుకుంటాయి. అక్కడ నుంచి లారీలను రాష్ట్ర సరిహద్దులు దాటించే ముఠా రంగంలోకి దిగి, డ్రైవర్లకు టోకెన్‌లు జారీ చేస్తారు. టోకెన్ ఉన్న లారీని ఎక్కడా ఎవరూ ఆపరని, ఎవరైనా ఆపితే తామే చూసుకుంటామని సదరు ముఠా భరోసా ఇస్తుందని చెబుతున్నారు. ఎక్కడైనా ఏ అధికా రైనా టోకెన్ ఉన్న లారీని ఆపితే సదరు ముఠా రంగంలోకి దిగి సురక్షితంగా గ్రానైట్ లారీని రాష్ట్ర సరిహద్దు దాటిస్తుంది. కొందరు అధికా రులు కూడా అక్రమ రవాణాలో సూత్రధా రులు గా ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది.
- గ్రానైట్ లోడు రవాణా చేయాలంటే వే బిల్లు తీసుకోవాల్సి ఉంటుంది. లారీకి రూ లక్షకు పైగా పన్ను చెల్లించాల్సి ఉంటుంది. అక్ర మార్కులు కోరిన విధంగా రూ 38 వేలు చెల్లిస్తే ఈ పన్ను చెల్లించాల్సిన అవసరం ఉండదు. నెలకు వందల సంఖ్యలో గ్రానైట్ లారీలు రాష్ట్ర సరిహద్దులు దాటిపోతున్నాయి. ఏటా ప్రభుత్వా నికి రూ 15 నుంచి రూ 20 కోట్ల వరకు ప్రభు త్వం ఆదాయానికి గండి పడుతున్నట్లు సమాచా రం. పన్నుల శాఖ అధికారి ఒకరు మాట్లాడు తూ గ్రానైట్ పన్ను ఆదాయం 90 శాతంకు పైగా తగ్గిందని చెప్పడం గమనార్హం.

ఉపాధ్యాయురాలైన కలెక్టర్

- విద్యార్థులకు పాఠాలు బోధించిన నాగలక్ష్మి
- మామిళ్లపల్లి బడిలో మధ్యాహ్న భోజనం పరిశీలన
- పొన్నూరు మండలంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు



మామిళ్లపల్లిలో మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలిస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి

పొన్నూరు టౌన్, చేబ్రోలు, జూలై 3: కలెక్టర్ నాగలక్ష్మి ఉపాధ్యాయురాలుగా మారారు. విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రశ్నలు వేసి వారి నుంచి సమాధానాలు రాబట్టారు. మండల పరిధిలోని మామిళ్లపల్లి గ్రామంలో ప్రభుత్వ పా ఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను బుధవారం కలెక్ట ర్ నాగలక్ష్మి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ క్రమంలో పాఠశాలలో పాఠశాలోని ఐదో తరగతి విద్యార్థులతో సమావేశమై వారి ప్రతిభను పరీక్షిం చారు. విద్యార్థులకు ఇంగ్లీష్ పాఠాలను బోధించి వారి సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం పాఠశాల రికార్డులను పరిశీలించి, విద్యా కిట్ల పం పిణీ వివరాలను ఉపాధ్యాయులను అడిగి తెలు సుకున్నారు. ఉపాధ్యాయులు విద్యా బోధనపై మరింత శ్రద్ధ కనబరచాలని ఆదేశించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజ నాని ఆమె స్వయంగా స్వీకరించి నాణ్యత ను పరిశీలించారు. కూరలో కూరగాయ లు మరింత ఉడికించి వడ్డించాలని మధ్యాహ్న భోజన నిర్వాహకులకు సూచించారు. విద్యార్థులకు అందిం చే ఆహారం రుచిగా సుచిగా ఉం డేలా చర్యలు తీసుకోవాలని ఆ దేశించారు. అంగన్‌వాడీ కేం ద్రంలో చిన్నారులకు పంపిణీ చేసే పౌష్టికాహార వివరా లు తెలుసుకున్నారు.

రైతుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

రైతుల సమస్య ల పరిష్కారానికి అధిక పా.ధ్యాన్యంఇస్తా మనిక లెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. పచ్చలతాడిపర్రు మా చవరం, మామిళ్లపల్లి గ్రామాల్లో తనిఖీలు చే శారు. పచ్చలతాడిపర్రులో పచ్చిరొట్ట పైర్ల సాగు ను పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు రై తులు కలెక్టర్‌కు తమ సమస్యలు వివరించారు. శ్రీరంగపురం సబ్ ఛానల్ మరమ్మతులు చేయిం చాలని కోరారు. కాల్వలో పూడిక పేరుకుపోయి నీ రు దిగువకు రావడంలేదని, పూడిక తీయించి నీ రందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మాచవ రం గ్రామంలో పర్యటించిన కలెక్టర్ రైతు భరోసా కేంద్రాన్ని పరిశీలించారు. మాచవరం గ్రామం కా ల్వ చివరి ఆయకట్టుగా ఉన్నందున సాగు నీరు దిగువకు రాని పరిస్థితులు ఉన్నాయని రైతులు ఆమె ఎదుట వాపోయారు. అలవల ఛానల్ పూ డికతో పంటలు సాగు కాక పొలాలు బీళ్లుగా మా రిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపా ధి హామీ పథకం ద్వారా పూడికతీత పనులు చే పట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రై తులకు అవసరమైన విత్తనాలను అందుబాటులో ఉంచేలా అధికారులు సిద్ధం చేయాలన్నారు. ప్ర ధాన రహదారిపై ఉన్న గుంతలు, మురుగు నీటి కాల్వలు లేక పడుతున్న అవస్థలను గ్రామస్థులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే ఆయా స మస్యలను పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో సీజనల్ వ్యాధులపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. చేబ్రోలు పీహెచ్‌సీని కలెక్ట ర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రి ఆవరణను పరిశీలించి సేవలపై రోగుల ను ఆరా తీశారు. ఆస్పత్రిలోని శస్త్ర చికిత్సల వి భాగం ఉన్నా రోగులను గుంటూరు ఎందుకు పం పుతున్నారని వైద్యులను ప్రశ్నించారు. రికార్డుల ను పరిశీలించి వాటి నిర్వహణపై అసంతృప్తి వ్య క్తం చేశారు. విధుల్లో అలసత్వం వద్దని హెచ్చ రించారు. కార్యక్రమంలో కలెక్టర్ వెంట డాక్టర్ అ బ్రహంలింకన్, డాక్టర్ శైలజ, వివిధ శాఖల అధి కారులు ఉన్నారు.





మాచవరంలో రైతులకు విత్తనాలు పంపిణీచేస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి, విద్యార్థిని సామర్థ్యాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

మళ్లీ ఉచిత ఇసుక



- ఈ నెల 8వ తేదీ నుంచే అమలుకు సన్నాహాలు
- కలెక్టర్ల అధ్యక్షతన సమావేశమై రవాణ, ఇతర ఖర్చులపై నిర్ణయం
- వినియోగదారులపై పెద్దమొత్తంలో తగ్గనున్న భారం

4లో..

ఆర్‌వోబీల్లో.. కదలిక

- ఆర్‌యూబీలకు త్వరలో మోక్షం
- పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులపై రైల్వే దృష్టి
- డీపీఆర్‌ల రూపకల్పనకు టెండర్ పిలిచిన అధికారులు
- పెమ్మసాని సమీక్షతో త్వరలోనే కార్యరూపం దాల్చే అవకాశం



శ్యామలా నగర్ రైల్వే గేటు

గుంటూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): గుంటూరులో ట్రాఫిక్ సమస్యకు పరిష్కారాలైన రైల్వే వోవర్ బ్రిడ్జీలు, రైల్వే అండర్ బ్రిడ్జీలు ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్నాయి. గత పదేళ్లుగా ఆర్‌వోబీలు, ఆర్‌యూబీలు ఎన్నికల హామీలు గానే పరిమితమయ్యాయి. తాజా ఎన్నికల్లో కూటమి ప్రభు త్వం అధికారం చేపట్టడం, గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ కేంద్రంలో సహాయ మంత్రి కావడంతో పెం డింగ్‌లోని రైల్వే ప్రాజెక్టులకు మోక్షం కలుగుతుందని గుంటూరువాసులు భావించారు. ఈ క్రమంలో పది రోజుల క్రితం గుంటూరు పర్యటనలో పెమ్మసాని సమీక్షతో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న రైల్వే వోవర్, అండర్ బ్రిడ్జీల ప్రాజెక్టులకు కదలిక వచ్చింది. గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలో 12 చోట్ల వీటి నిర్మాణానికి అవసరమైన డీపీఆర్ లను రూపకల్పన చేసేందుకు రైల్వే శాఖ నిర్ణయించింది. అందులో భాగంగా టెండర్ నోటిఫికేషన్‌ని కూడా జారీ చేసింది. నాలుగు నెలల వ్యవధిలో డీపీఆర్‌లు సిద్ధం చేసి ఇవ్వాలన్న షరతుని కూడా నోటిఫికేషన్‌లో పొందుపరిచింది. ఈ నేపథ్యంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఆఖరు లోపే పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ఇం దుకు ప్రధాన కారణం కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ పది రోజుల క్రితం రైల్వే, రెవెన్యూ నగరపాలకసంస్థ అధికారు లతో ఉమ్మడి సమావేశం నిర్వహించి చర్చించడమే. ఆ తర్వాత ఆయన ఢిల్లీకి వెళ్లి రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ని కలిసి వినతిపత్రం అందజే శారు. ఎన్నికల ప్రచార సమ యంలో గుంటూరు లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో పెండింగ్‌లో పడిపోయిన ఆర్ వోబీ / ఆర్ యూబీల గురించి ప్రజలు పెమ్మసాని దృష్టికి తీసుకొచ్చారు. తాను ఎంపీగా గెలిచిన తర్వాత కచ్చితంగా వీటిపై కేంద్ర ప్రభుత్వం చర్చించి పనులు ప్రారంభమయ్యేలా చేస్తానని హామీ ఇచ్చారు. ఆ మేరకు ఆయన గత శనివారం తొలి సమీక్ష రైల్వే ప్రాజెక్టుల పైనే గుంటూరు ఐబీలో నిర్వహించారు. ఆ సమావేశంలో గుం టూరు పార్లమెంట్ పరిధిలో ఏడు ఆర్‌వోబీ/ ఆర్‌యూబీల గురించి చర్చించారు. పలకలూరు - పేరేచర్ల(ఎల్‌సీ నెంబరు. 6), శ్యామలానగర్(ఎల్‌సీ-312), నెహ్రూనగర్ (ఎల్‌సీ -2ఏ), సంజీవయ్యనగర్(ఎల్‌సీ-2), ఇన్నర్ రింగు రోడ్డు(ఎల్‌సీ-3), వెనిగండ్ల(ఎల్‌సీ-4), మంగళగిరి (ఎల్‌సీ-14) వద్ద ఆర్‌వోబీ/ఆర్‌యూబీల నిర్మాణంపై సమీక్షించారు. వీటికి సంబంధించి ప్రతిపాదనలు ఏ దశల్లో ఉన్నాయనేది రైల్వే అధికారుల ద్వారా తెలుసుకున్నారు. ఆయా ప్రతి పాదనలను తీసుకుని ఢిల్లీలో కేంద్ర మంత్రి పెమ్మసాని రైల్వే మంత్రి వైష్ణవ్‌ని కలిసి నివేదించారు. దాంతో అన్నిం టికి డీపీఆర్‌లు సిద్ధం చేయాలని ఆయన రైల్వే అధికారు లను ఆదేశించారు. టెండర్లు పూర్తి అయి డీపీఆర్‌లు రూపకల్పనకు గరిష్ఠంగా 6 నెలల వరకు సమయం పట్టే అవకాశం ఉన్నది. ఈ దృష్ట్యా ఈ ఆర్థిక సంవత్సరం ఆఖరు లో శాంక్షన్లు వచ్చి పనులు గ్రౌండింగ్ అయ్యే అవకాశం ఉన్నట్లు భావిస్తున్నారు.



నెహ్రూనగర్ రైల్వే గేట్

ఫిట్‌లెస్

బడి బస్సు భద్రతపై భయం

- పాఠశాలలు ప్రారంభమైనా పూర్తికాని ఫిట్నెస్ పరీక్షలు
- సర్టిఫికెట్ లేకుండానే రోడ్లపైకి దాదాపు 30 శాతం బస్సులు
- కాలం చెల్లిన బస్సులతో కాలం గడుపుతున్న యాజమాన్యాలు



ఇంటర్ లాకింగ్ పనులతో పలు రైళ్ల రద్దు

ప్రజాదర్బార్‌కు భారీగా తరలి వస్తున్న ప్రజానీకం

- యువనేత లోకేశ్‌తో కష్టాలు ఏకరవు

4లో..



ప్రజాదర్బార్‌కు భారీగా తరలి వస్తున్న ప్రజానికం

తాడేపల్లి, జులై 3: రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్‌కు ప్రజలు తండోపతండాలుగా తరలివస్తున్నారు. ఆయా జిల్లాల నుండి సైతం సమస్యల అర్జీలతో వచ్చి లోకేశ్‌ను కలిసి తమ కష్టాలు ఏకరవు పెడుతున్నారు. సమస్యలు సావధానంగా వింటున్న లోకేశ్ పరిష్కరిస్తానంటూ వాటిని సంబంధిత శాఖలకు రిఫర్ చేసి భరోసా ఇస్తుండడంతో అర్జీదారులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. బుధవారం కూడా ప్రజాదర్బార్‌కు భారీగా ప్రజలు తరలివచ్చారు. వృద్దులు, మహిళలు, దివ్యాంగులు, యువత, ఉద్యోగులు, వివిధ సంఘాల ప్రతినిధులు బారులు తీరుతున్నారు. దివ్యాంగులకు గత టిడిపి ప్రభుత్వంలో మంజూరు చేసిన టిడ్కో ఇళ్ల రుణాన్ని మాఫీ చేసి ఆదుకోవాలని గుంటూరుకు చెందిన ఆశయసాధన దివ్యాంగుల సంక్షేమ సంఘ ప్రతినిధులు నారా లోకేశ్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఈవో గ్రేడ్ 2 సూపర్‌వైజర్ పోస్టుకు ఎంపికైన తమకు అపాయిటంట్‌మెంట్ ఇవ్వకుండా గత ప్రభుత్వం నిలిపివేసిందని తమను ఆదుకోవాలని ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు లోకేశ్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యలన్నీ విన్న లోకేశ్ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

మళ్లీ ఉచిత ఇసుక

- ఈ నెల 8వ తేదీ నుంచే అమలుకు సన్నాహాలు
- కలెక్టర్ల అధ్యక్షతన సమావేశమై రవాణ, ఇతర ఖర్చులపై నిర్ణయం
- వినియోగదారులపై పెద్దమొత్తంలో తగ్గనున్న భారం

గుంటూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఉచిత ఇసుక విధానం మళ్లీ అమలులోకి రాబోతోన్నది. ఈ నెల 8వ తేదీ నుంచే అమలు చేసేందుకు చర్యలు చేపట్టాల్సిందిగా సీఎం చంద్రబాబునాయుడు ఆదేశించడంతో ఆ మేరకు జిల్లా యంత్రాంగం కసరత్తు ప్రారంభించింది. కలెక్టర్, జాయింట్ కలెక్టర్, మైనింగ్ డీడీ, ఇరిగేషన్, పోలీసు, రవాణ తదితర శాఖల అధికారులతో కమిటీని ఏర్పాటు చేసి ఎక్స్‌కవేషన్, లోడింగ్, రవాణ ఛార్జీలపై చర్చించి తుది నిర్ణయం తీసుకోనున్నారు. ఈ నేపథ్యంలో నూతన విధానంలో ఇసుక ఉచితంగా లభిస్తుంది. ఇతరత్రా ఛార్జీలను వినియోగదారుడు భరిస్తే సరిపోతుంది. నూతన విధానం వలన టన్ను ఇసుకపై గరిష్టంగా రూ. 350 నుంచి రూ. 390 వరకు భారం తగ్గనుంది. 20 టన్నుల లారీని చూసుకొంటే దాదాపుగా రూ. 7 వేల వరకు ఖర్చు తగ్గుతుంది.

గతంలో ఇసుక రేవులు మాఫియా కబంధ హస్తాల్లో ఉండేవి. బోట్స్‌మెన్ సొసైటీల మాటున ఇసుక రేవులను చేజిక్కించుకొని ప్రభుత్వానికి నామమాత్రంగా నగదు చెల్లించి రూ. కోట్లు దండుకొనేవారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో మాఫియా నుంచి ప్రతీ నెలా రూ. కోట్లలో మామూళ్లు అప్పటి నేతలకు ముట్టేవి. 2014-19 మధ్యన పరిపాలన సాగించిన ప్రభుత్వం ఈ విధానానికి ఎలాగైనా స్వస్తి చెప్పాలన్న ఆలోచనతో ఉచిత ఇసుక విధానాన్ని తీసుకొచ్చింది. ఇసుకని నిత్యవసర సరుకుగా పరిగణించింది. దాంతో కేవలం రవాణ, ఎక్స్‌కవేషన్ ఛార్జీలు మాత్రమే వినియోగదారుడు భరించాల్సి వచ్చేది. లారీ ఇసుక అప్పట్లో రూ. 5 వేల లోపే లభించేది. పెద్ద లారీ అయితే రూ. 12 వేలకు వచ్చేది. దాంతో భవన నిర్మాణ రంగం జిల్లాలో పెద్దఎత్తున సాగింది.

వైసీపీ ప్రభుత్వం 2019లో అధికారంలోకి వచ్చిందో వస్తూనే ఉచిత ఇసుక విధానాన్ని రద్దు చేసింది. ఇంచుమించు ఏడాదికి పైగా ఇసుక లభించక భవన నిర్మాణ రంగం కుదేలైపోయింది. ఈ రంగాన్ని నమ్ముకొని జీవించే కార్మికులు బలవన్మరణాలకు పాల్పడ్డారు. వారి ఇళ్లల్లో ఆకలి కేకలు వినిపించేవి. అప్పట్లో టీడీపీ, జనసేన పార్టీలు పెద్దఎత్తున ఆందోళనలు నిర్వహించినా వైసీపీ ప్రభుత్వం మాత్రం తన వైఖరిని మార్చుకోలేదు. ప్రభుత్వానికి ఏదో ఆదాయాన్ని కూడబెడుతున్నట్లు కలరింగ్ ఇస్తూ టన్నుకు రూ. 350కి పైగా వసూలు చేసింది. కొన్నాళ్లు ఆన్‌లైన్ అని, మరికొన్ని నెలలు జేపీ వెంచర్స్, ఆ తర్వాత వైసీపీ ఎమ్మెల్యేలకు ఇసుక రేవులను కట్టబెట్టింది. అమరావతి, కొల్లూరు, కొల్లిపర, దుగ్గిరాల, అచ్చంపేట, క్రోసూరు, తాడేపల్లి, మంగళగిరి, తుళ్లూరులోని ఇసుక రేవులను చెరబట్టి రూ. వందల కోట్లు తాడేపల్లి ప్యాలెస్‌కు కప్పం రూపంలో వెళ్లేవి. ఆ నగదునే ఎన్నికల్లో వినియోగించారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికలకు ముందు తాము అధికారంలోకి రాగానే ఉచిత ఇసుక విధానం అమలు చేస్తామని చంద్రబాబు హామి ఇచ్చారు. ఆ మేరకు దానిని ఆచరణలో పెట్టేందుకు కేవలం నెల వ్యవధిలోనే చర్యలు చేపట్టడంపై సర్వత్రా హర్షం వ్యక్తమౌతున్నది.

అమరావతి రైతుల కల సాకారం

తాడికొండ ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్

తిరుపతికి పయనమైన రాజధాని మహిళలు



రైతుల బస్సులను జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్

తుళ్లూరు, జులై 3: టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పడటంతో అమరావతి రైతులు రాష్ట్ర ప్రజల కల సాకారం అయ్యిందని తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ అన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కావటం, తాడకొండ ఎమ్మెల్యేగా తెనాలి శ్రావణ్ కుమార్ గెలుపొందటంతో రాజధాని మహిళలు రైతులు తిరుపతి శ్రీవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకోవటాని బుధవారం మూడు బస్సులలో తిరుపతికి ప్రయాణం అయ్యారు. బస్సులను ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. తొలుత శివాలయంలో పూజలు చేశారు. అక్కడ నుండి ర్యాలీగా అయ్యప్పస్వామి ఆలయం వరకు వెళ్లి పూజలు చేశారు. బస్సులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వం రాజధాని అమరావతికి భూములిచ్చిన రైతుల పట్ల దారుణంగా వ్యవహరించిందన్నారు. అరాచక ప్రభుత్వం గద్దె దిగాలని అనేక దేవుళ్లకు రైతులు, రాష్ట్ర ప్రజలు మొక్కుకున్నారన్నారు. మొక్కుతీర్చుకోవటానికి సహకారం అందించిన టీడీపీ నేత (బెంగుళూరు)సాంబశివరావును శ్రావణ్ కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు ధనేకుల సుబ్బారావు,తుళ్లూరుటీడీపీ అధ్యక్షుడు కాటా అప్పారావు, రాష్ట్ర కార్యదర్శి దామినేని శ్రీనవాసరావు, టీడీపీ నేతలు బండ్ల పట్టయ్య, జమ్ముల అనిల్ జేఏసీ నేతలు జమ్ముల శ్యాం కిషోర్, గొర్నేని స్వరాజ్యరావు, మహిళ జేఏసీ నేత కామినేని గోవిందమ్మ, రాజధాని మహిళలు, రైతులు, రైతు కూలీలు పాల్గొన్నారు.

ఫిట్‌లెస్



- బడి బస్సు భద్రతపై భయం
- పాఠశాలలు ప్రారంభమైనా పూర్తికాని ఫిట్నెస్ పరీక్షలు
- సర్టిఫికెట్ లేకుండానే రోడ్లపైకి దాదాపు 30 శాతం బస్సులు
- కాలం చెల్లిన బస్సులతో కాలం గడుపుతున్న యాజమాన్యాలు

గుంటూరు(తూర్పు), జూలై 3: విద్యా సంవత్సరం మొదలై వారమవుతున్నా బడి బస్సుల ఫిట్నెస్ పరీక్షలు అంతంతే. దీంతో బడి బస్సు భద్రతపై తల్లిదండ్రుల్లో ఆందోళన నెలకొంది. విద్యార్థుల్ని పాఠశాలలకు తరలించే బస్సుల భద్రత విషయంలో యాజమాన్యాలు నిర్లక్ష్యంగా ఉన్నాయనే ఆరోపణలున్నాయి. ఫిట్నెస్ విషయంలో గతంలో కంటే కఠినంగా పలు నియమాలను రవాణాశాఖ రూపొందించింది. దీంతో ఫిట్నెస్ విషయంలో తప్పించుకునేందుకు విద్యా సంస్థల యాజమాన్యాలు శతవిధాలా ప్రయత్నాలు చేస్తున్నాయి. ఫిట్నెస్ పరీక్షల కోసం వెళ్తే లోటుపాట్లు వెలుగుచూస్తాయని.. అధికారులు ఆయా బస్సులను క్షుణ్ణంగా పరిశీలించి సీజ్ చేస్తారని కొంతమంది యాజమాన్యాలు ఆసక్తి చూపడం లేదనే ఆరోపణలున్నాయి. నిబంధనలు ప్రకారం విద్యా సంస్థలను ప్రారంభించే సమయానికి బస్సుల సామర్థ్య పరీక్షలు చేయించుకోవాలి. అయితే ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఇప్పటికి కొన్ని బస్సులు ఫిట్నెస్ సర్టిఫికెట్లు తీసుకోలేదు. అసలు దాదాపు 30శాతానికిపైగా బస్సులు ఫిట్నెస్ కోసం రవాణశాఖ కార్యాలయం వైపు కూడా రాలేదని విమర్శలున్నాయి. సాధారణంగా మే చివరి వారంలో ప్రతి విద్యాసంస్థ వాహనం ఫిట్‌నెస్ సర్టిఫికెట్ కాలపరిమితి ముగుస్తుంది. ఆ వెంటనే ఆ వాహనానికి మరమ్మతులు పూర్తి చేసి ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొందాలి. చాలా విద్యా సంస్థల యాజమాన్యాలు అలా చేయకుండానే విద్యార్థులతో బస్సులను రోడ్లపైకి తీసుకువస్తున్నారు. కాలం చెల్లిన బస్సులను రోడ్లపై తిప్పవద్దని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీచేసింది. కానీ ఈ ఆదేశాలను విద్యాసంస్థల యాజమాన్యాలు బేఖాతరు చేస్తున్నాయి. వీటిపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

నిబంధనలకు భయపడే..

వాహనాల ఫిట్నెస్ విషయంలో 2023లో కఠిన నియమాలను రూపొందించారు. వాహనం ఏదైనా సరే రోడ్డు ఎక్కాలంటే ఫిట్నెస్ తప్పనిసరి. ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్ ద్వారా ఫిట్నెస్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. కాలపరిమితి బట్టి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ తీసుకున్న తర్వాతే ఫిట్నెస్ పరీక్షలు చేస్తారు. ఇదే బడి బస్సుల యాజమాన్యాలకు కంటగింపుగా మారింది. సగానికిపైగా కాలం చెల్లిన బస్సులతో యాజమాన్యాలు కాలం గడుపుతున్నాయి. ఈ పరిస్థితుల్లో ఫిట్నెస్‌కు వెళితే లోపాలు వెలుగుచూస్తాయనే భయంతో ఫిట్నెస్ పరీక్షకు వెళ్లడం లేదనే విమర్శలున్నాయి. పొరుగు రాష్ట్రాల్లో తక్కువ ధరలకు బస్సుల కొనుగోలు చేసి వాటికి పైపై ముస్తాబులు చేసి రోడ్లపై తిప్పుతున్నారని ఆరోపణలున్నాయి. గుంటూరు జిల్లాలో 1768 పాఠశాలల బస్సుల్లో 1106 బస్సులకు మాత్రమే ఫిట్‌నెస్ పరీక్షలు పూర్తి అయ్యాయి. మిగిలిన 662 బస్సులు ఫిట్నెస్ పరీక్షలు లేకుండానే రోడ్లపై తిరుగుతున్నాయి.

నియమాలు ఇలా..

● పాఠశాల బస్సు పసుపు రంగులోనే ఉండాలి. ● విద్యా సంస్థ పేరు, ఫోను నెంబరు, చిరునామా బస్సు ఎడమవైపు స్పష్టంగా కనిపించేలా రాయాలి. ● ప్రతి బస్సులో అత్యవసర ద్వారం ఉండాలి. ● ప్రతి బస్సులో డ్రైవర్ కాకుండా ఓ అటెండర్‌తో పాటు టీచరు, పేరెంట్స్ మానటిరింగ్ సభ్యులు ఉండాలి. ● బస్సులో ప్రయాణిస్తున్న విద్యార్థుల సమాచారం ఉండాలి. సామర్థ్యాన్ని మించి ఎక్కించరాదు. ● ప్రథమ చికిత్స పెట్టె, అందులో మందులు ఉండాలి. ● ఇంజన్ కంపార్టుమెంట్లో అగ్ని మాపక యంత్రం, పొడి ఉంచాలి.● పర్మిట్, జీవితకాలం, ఇతర పత్రాలు తప్పనిసరిగా ఉండాలి.● విద్యార్థుల బ్యాగులను పెట్టుకునేందుకు ప్రత్యేక షెల్ఫులను ఏర్పాటు చేయాలి.● డ్రైవర్‌కి 60 సంవత్సరాలు మించరాదు. అదే క్యాటగిరి బస్సును ఐదేళ్లు నడిపిన అనుభవం ఉండాలి. ● డ్రైవరు, అటెండర్ యూనిఫామ్ ధరించాలి. ● బస్సు బయలుదేరే ముందు డ్రైవర్‌కు బ్రీత్ ఎనలైజర్ పరీక్షలు నిర్వహించాలి

తనిఖీలు ముమ్మరం చేస్తాం

ఫిట్నెస్ సర్టిఫికెట్ పొందకుండా 30శాతం బస్సులు రోడ్లపై తిరుగుతున్నాయి. నిబంధనలు పాటించని దాదాపు 30 బస్సులపై కేసులు నమోదు చేశాం. తనిఖీలు నిరంతరం కొనసాగుతాయి. ఫిట్నెస్ విషయంలో కఠినంగా వ్యవహరిస్తాం. ఫిట్‌నెస్ పరీక్షలు చేయించకపోయినా ఇతర నిబంధనలు మేరకు బస్సులు లేకపోయినా భారీ జరిమానాతో పాటు వాహనాన్ని సీజ్ చేస్తాం. స్కూల్ పిల్లలను చేరవేసే ఆటోలపై తనిఖీలు నిర్వహించి, పరిమితికి మించి పిల్లలను ఎక్కిస్తే కేసులు నమోదు చేస్తాం.

- షేక్ కరీం, జిల్లా ఉపరవాణా కమిషనర్, గుంటూరు.

వర్సిటీలో రూ.100 కోట్ల అవినీతిపై విచారణ జరపాలి

వర్సిటీ మెయిన్ గేట్ ఎదుట విద్యార్థి యువజన జేఏసీ నాయకుల ఆందోళన



పెదకాకాని, జులై 3 : ఆచార్య నాగార్జున యూనివర్సిటీ లో రూ. 100 కోట్ల అవినీతి జరిగిందని, దానిపై విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో వర్సిటీలో నిరసన ప్రదర్శన మెయిన్ గేటు దగ్గర బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు రాయపాటి జగదీష్ మాట్లాడుతూ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ రాజశేఖర్ , రిజిస్టర్, రెక్టర్ లు ఇంజనీరింగ్ డిపార్మెంట్ ఉద్యోగస్తుల దగ్గర డబ్బులు తీసుకొని అవుట్సోర్సింగ్ డైలీ వేసి కింద అవినీతి అక్రమాలకు పాల్పటమే కాకుండా యూనివర్సిటీలో 100 కోట్లు అవినీతికి పైగా జరిగిందని ఆరోపించారు. దీనిలో గత ప్రభుత్వ సజ్జల రామకృష్ణారెడ్డి సంబంధం ఉందని అన్నారు. కాబట్టి యూనివర్సిటీ కి సంబంధించింది సిట్ కమిటీ ఏర్పాటు చేసి అవినీతి అక్రమాల మీద శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు. లేని పక్షంలో విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో ఆమరణ నిరాహారదీక్ష విశ్వవిద్యాలయం ముందు కూర్చుంటామని తెలిపారు. గతంలో జై అమరావతి అన్న నలుగురు విద్యార్థుల్ని అన్యాయంగా అక్రమంగా రాజశేఖర్ సస్పెండ్ చేశారని, వాళ్ళ నీ ఆదుకోవాలని , యూనివర్సిటీలో మంచి వ్యక్తుల్ని విసిగా, రిజిస్టర్ గా నియమించి నాగార్జున విశ్వవిద్యాలయానికి దేశవ్యాప్తంగా పేరు తేవాలని మంత్రి నారా లోకేష్ కి తెలిపామని చెప్పారు. నారా లోకేష్ కచ్చితంగా యూనివర్సిటీలో కమిటీ ఏర్పాటు చేసి అవినీతికి పాల్పడిన వాళ్ల మీద కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు అని తెలిపారు. అవినీతి అక్రమాల నాగార్జున యూనివర్సిటీ దగ్గర ఈనెల 10 తేదీన నిరసన కార్యక్రమం చేపట్టినట్లు రాయపాటి జగదీష్ తెలిపారు. కార్యక్రమంలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ విద్యార్థి అధ్యక్షులు నంబూరు శాస్త్రి, శ్యాము ,రాజేష్, కొమ్ము గణేష్ ,డాక్టర్ బాలకృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.40 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	125, 134,145
చికెన్ విత్ స్కిన్	236.00
చికెన్ స్కిన్ లెస్	246.00



తహసీల్దార్ కార్యాలయంలో అధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

ఇసుక, మట్టి తరలించిన వ్యక్తులపై చర్యలు తప్పవు

భట్టిప్రోలు, జులై 3 : అధికారాన్ని అడ్డం పెట్టుకుని వైసీపీ నాయకులు ఇసుక, మట్టి తరలింపు ద్వారా కోట్లాది రూపాయిల ప్రజాధనాన్ని కొల్లగొట్టారని వారిపై చర్యలు తప్పవని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అన్నారు. భట్టిప్రోలు తహసీల్దార్ కార్యాలయంలో మైనింగ్, రెవెన్యూ, పోలీసు అధికారులతో బుధవారం సమీక్ష నిర్వహించారు. మండలంలోని పల్లెకోనలో జరిగిన మట్టి తవ్వకాలకు అనుమతులు ఎవరు ఇచ్చారని అసలు అనుమతులు ఉన్నాయా లేవా అని అధికారులను ప్రశ్నించారు. అదే విధంగా ఓలేరు వద్ద కృష్ణానది నుండి ఇసుకను తవ్వుకుపోయారని అనుమతులు ఉన్నాయా అంటూ అధికారులను ప్రశ్నించారు. పల్లెకోనలో మట్టి తవ్వకాలకు, ఓలేరులో ఇసుక తవ్వకాలకు ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని జిల్లా మైనింగ్‌శాఖ అధికారి రాజేష్‌కుమార్ సమాధానం ఇచ్చారు. సత్వరమే పల్లెకోన, ఓలేరులో మైనింగ్, జియాలజీ, రెవెన్యూ అధికారులు సమష్టిగా సర్వే నిర్వహించి నివేదికలను రూపొందించి అందించాలని అధికారులను ఆదేశించారు. నివేదికల ఆధారంగా ఎటువంటి అనుమతులు లేకుండా, నిబంధనలు ఉల్లఘించి మట్టి తవ్వకాలు చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకుంటామన్నారు.

యువ రైతు ఆత్మహత్య

వెల్దుర్తి, జూలై 3: అప్పులబాధ తాళలేక రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని శ్రీరాంపురంతండాలో బుధవారం జరిగింది. గ్రామానికి చెందిన జఠావత్ బాలునాయక్ (32) నాలుగేళ్లుగా తనకున్న రెండెకరాలతోపాటు మరో ఐదెకరాలు కౌలుకు తీసుకొని సాగు చేశాడు. నాలుగేళ్లుగా పంటలు పండక, గిట్టుబాటు ధరరాక అప్పులు పేరుకుపోయాయి. సుమారు రూ. 12 లక్షల దాకా అప్పులయ్యాయి. దీంతో మనస్థాపం చెందిన బాలునాయక్ బుధవారం ఉదయం పొలానికి వెళ్లి పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా ప్రదేశానికి చేరుకొని మృతదేహాన్ని మాచర్ల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతునికి భార్య అంజిబాయితోపాటు కుమారుడు, కుమార్తె ఉన్నారు.

టీడీపీ నాయకులపై వైసీపీ మూకల దాడి



చికిత్స పొందుతున్న శ్రీనివాసరావు నుంచి వివరాలు తెలుసుకుంటున్న పోలీసులు

రేపల్లె, జులై 3: వైసీపీ నాయకుల ఆగడాలు రోజురోజుకూ శృతిమించుతున్నాయి. బాపట్ల జిల్లా నిజాంపట్నం మండలం పరిశావారిపాలెంలో టీడీపీ నాయకుడైన పరిశా శ్రీనివాసరావు, మన్నెం లక్ష్మణ్‌లు రొయ్యల చెరువులో మేత వేసేందుకు బైక్‌పై వెళ్తుండగా సర్పంచ్ యేమినేని రాంబాబు వైసీపీ నాయకులైన బత్రాజు వీరబాబు, నర్రా వెంకటేశ్వరరావు, పిన్నిబోయిన చెంచు రామారావు, మహేష్, చిన్నస్వాములు రాడ్డులు, కత్తులతో బైక్‌పై వెంబడించి కిరాతకంగా గాయపరిచి తలపై కత్తితో గాట్లు వేశారు. చుట్టుప్రక్కల వారు అరుపులు, కేకలు వెయ్యటంతో పరారయ్యారని గాయాలు పాలైన పరిశా శ్రీనివాసరావు, మన్నెం లక్ష్మణ్‌రావులు తెలిపారు. బంధువులు రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తీసుకు వచ్చారు. వైద్యులు ప్రథమ చికిత్స నిర్వహించారు. గాయపడ్డవారు పోలీసులకు దిండి పంచాయతీకి చెందిన నర్రావారిపాలెంకు చెందిన సర్పంచ్ యేమినేని రాంబాబు, బత్రాజు వీరబాబు, నర్రావెంకటేశ్వరరావు, చెంచురామారావు, మహేష్, కన్నేటి చిన్నస్వామిలపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ముద్దాయిలను త్వరలో పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.

ఇంటర్ లాకింగ్ పనులతో పలు రైళ్ల రద్దు

విజయవా(రైల్వేస్టేషన్), జూలై 3: విజయవాడ కొత్త వెస్ట్ బ్లాక్ హట్ మధ్య మూడవ లైన్ నిర్మాణం నేపథ్యంలో ప్రీ నాన్ ఇంటర్ లాకింగ్, నాన్ ఇంటర్ లాకింగ్ పనుల నిమిత్తం ఆగస్టు 3వ తేదీ నుంచి పలు రైళ్లను కొన్ని రోజుల పాటు రద్దు చేస్తున్నట్లుగా విజయవాడ డివిజనల్ పీఆర్వో నుస్రత్ ఎం మండ్రూప్కర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇదే సమయంలో కొన్ని రైళ్లను రూట్ మళ్లిస్తున్నట్లు పేర్కొన్నారు. విజయవాడ-భద్రాచలం రోడ్డు అప్ అండ్ డౌన్, తెనాలి-విజయవాడ అప్ అండ్ డౌన్ రైళ్లను ఆగస్టు 5 నుంచి 10వ తేదీ వరకు రద్దు చేస్తున్నారు. 07630 తెనాలి-విజయవాడ, 07500 విజయవాడ- గూడూరు రైళ్లను 3 నుంచి 10వ తేదీ వరకు రద్దు చేస్తున్నారు. 07458 గూడూరు- విజయవాడ, 07781 విజయవాడ- మచిలీపట్నం రైళ్లను 4 నుంచి 11వ తేదీ వరకు, మాచర్ల- విజయవాడ, విజయవాడ-తెనాలి, విజయవాడ-గుంటూరు, గుంటూరు- విజయవాడ, విజయవాడ-డోర్నకల్, డోర్నకల్-విజయవాడ రైళ్లను 5 నుంచి 10 వరకు రద్దు చేస్తున్నారు. నర్సాపూర్-విజయవాడ, విజయవాడ-బిట్రగుంట రైళ్లను 3 నుంచి 10వ తేదీ వరకు, బిట్రగుంట-చెన్నై సర్కిల్ అప్ అండ్ డౌన్ రైలును 4 నుంచి 11వ తేదీ వరకు రద్దు చేస్తున్నారు. బిట్రగుంట-విజయవాడ, విజయవాడ-నర్సాపూర్ రైళ్లను 5 నుంచి 12వ తేదీ వరకు, నర్సాపూర్-గుంటూరు రైలును 4 నుంచి 10వ తేదీ వరకు రద్దు చేస్తున్నారు. గుంటూరు-రేపల్లె అప్ అండ్ డౌన్, గుంటూరు-విజయవాడ, విజయవాడ- నర్సాపూర్ రైళ్లను 5 నుంచి 11వ తేదీ వరకు, విజయవాడ-సికింద్రాబాద్ అప్ అండ్ డౌన్ రైలును 5 నుంచి 10వ తేదీ వరకు, గుంటూరు-సికింద్రాబాద్, సికింద్రాబాద్-గుంటూరు అప్ అండ్ డౌన్ రైళ్లను 5 నుంచి 10వ తేదీ వరకు రద్దు చేస్తున్నారు. బొబ్బిలి-విజయవాడ రైలు 4 నుంచి 10వ తేదీ వరకు, విజయవాడ హుబ్లీ రైలు 5 నుంచి 11వ తేదీ వరకు, విశాఖపట్నం-కడప రైలును 5 నుంచి 10వ తేదీ వరకు, కడప-విశాఖపట్నం రైలును 6 నుంచి 11వ తేదీ వరకు, విజయవాడ-చెన్నై సెంట్రల్ అప్ అండ్ డౌన్ రైలు 5 నుంచి 10వ తేదీ వరకు రద్దు చేస్తున్నారు. మంగళవారం తప్ప మిగతా రోజుల్లో నడిచే చెన్నై సెంట్రల్- విజయవాడ రైలును 5, 7, 8, 9, 10 తేదీల్లో రద్దు చేస్తున్నారు. తిరుగు ప్రయాణంలో ఇదే రైలును అదే రోజుల్లో రద్దు చేస్తున్నారు.

నాలుగు బంగారం బిస్కెట్ల స్వాధీనం

చిలకలూరిపేట, జూలై 3 : పల్నాడు జిల్ల చిలకలూరిపేట పట్టణం బుధవారం ఆర్టీసీ బస్సు దిగి వస్తున్న ఒక వ్యక్తి వద్ద నుంచి రూ 28 లక్షలు విలువైన నాలుగు బంగారం బిస్కెట్లు విజయవాడకు చెందిన కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఒంగోలు నుంచి చిలకలూరిపేటకు వచ్చిన ఒక ఆర్టీసీ బస్సులో నుంచి కిందకు దిగిన వెంటనే స్థానిక మెయిన్ రోడ్డులో ఉన్న ఒక బంగారం షాపు గుమస్తాను అధికారులు అదుపులోకి తీసుకొని బిస్కెట్లు స్వాధీనం చేసుకున్నారు. గురు తెలియని వ్యక్తులు అందించిన సమాచారం మేరకు అధికారులు పక్కాగా వల పన్ని బిస్కెట్లు స్వాధీనం చేసుకున్నారు. అతడిని వివరాల సేకరణ కోసం విజయవాడకు తరలించారు. ఈ లోగా అదుపులోకి తీసుకున్న వ్యక్తి కుటుంబ సభ్యులు స్థానిక పోలీసులకు మ్యాన్ మిస్సింగ్ ఫిర్యాదు చేశారు. కాగా ఈ సంఘటన అనంతరం కస్టమ్స్ అధికారులు చిలకలూరిపేటకు వచ్చి సంబందిత దుకాణంలో తనిఖీలు నిర్వహించారు. అర్బన్ పోలీసులు కూడా వచ్చి వివరాలు సేకరించారు. గురువారం విజయవాడకు వచ్చి ఇందుకు సంబందించిన వివరాలను అందజేయాలని కస్టమ్స్ అధికారులు దుకాణం వారిని ఆదేశించి నట్టు సమాచారం. బిల్లులు లేకుండా బంగారం బిస్కెట్లు తరలిస్తుండటంతో పక్కా సమాచారం మేరకు కస్టమ్స్ అధికారులు నిఘా పన్ని బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు.

41,920 టిక్కీల మిర్చి అమ్మకం

గుంటూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు బుధవారం 42,587 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా అందులో 41,920 అమ్మకం జరిగినట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 18,775 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు తెలిపారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఇలా ఉన్నాయి..

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			**ఏసీ కామన్ వెరైటీ**		
334	8500	16800	334	10000	16000
నెంబరు. 5	10000	14000	నెంబరు. 5	9500	15000
273	15000	15000	273	11800	12300
341	9000	16500	341	8500	17500
సూపర్ 10	15000	15000	4884	12800	16000
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ			**ఏసీ స్పెషల్ వెరైటీ**		
తేజ	7500	19500	తేజ	8000	19000
బ్యాడిగి	9000	16000	బ్యాడిగి	8500	15500
దేవనూరుడీలక్స్	9000	14000	దేవనూరుడీలక్స్	10000	13000
తెల్లకాయలు	4500	12000	తెల్లకాయలు	5500	11500

గుంటూరు సిటీ వార్తలు

◆ గుంటూరు తూర్పు ◆ పశ్చిమ

పారిశుధ్యానికి ప్రథమ ప్రాధాన్యం

● పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్లా మాధవి



డ్రైనేజీ మ్యాన్ హోల్ పరిస్థితిపై అధికారుల వద్ద ఆరా తీస్తున్న మాధవి

గుంటూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలం దృష్ట్యా నగరంలో పారిశుధ్యానికి ప్రథమ ప్రాధాన్యం ఇస్తున్నామని, అధికారులు సహకరించాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్లా మాధవి చెప్పారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 18వ డివిజన్ రావుునావుక్షేత్రం, శ్రీనివాసరావుపేట, వెంగళశెట్టివారి వీధి, అడపా బజార్, మొహిద్దీన్‌పాలెం, వడ్డే గూడెంలో బుధవారం ఆమె పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. ఉదయం 6 గంటలకే ద్విచక్ర వాహనంపై డివిజన్‌లోని ప్రధాన రహదారులతో పాటు, వీధుల్లో కలియ తిరుగుతూ దగ్గరుండి పనులను పరిశీలించారు. స్థానిక ప్రజల సమస్యలను ఆమె తెలుసుకునేందుకు ప్రయత్నించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 డివిజన్‌లో డ్రైనేజీ, వీధి దీపాలు, మంచినీటి పైపుల లీకులు, రోడ్లు లేకపోవడం ప్రధాన ప్రజాసమస్యలుగా తన దృష్టికి వచ్చాయని అన్నారు. మంచినీటి పైపు లైనులో మురుగునీరు కలవటం వలన డయేరియా వంటి ప్రాణాంతక రోగాలు ప్రబలిన ఘటనలను గత ప్రభుత్వంలో చూశామని, ఇప్పుడు అటువంటి ఘటనలు జరగటానికి వీలులేదని, అధికారులు వాటిపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. వర్షాకాలం దృష్ట్యా డ్రైనేజీ నీరు రోడ్ల మీద పొంగకుండా మురుగు నీటి కాలువలను వెంటనే శుభ్రపరచాలని అధికారులను ఆమె ఆదేశించారు. ప్రజా సమస్యల విషయంలో నిర్లక్ష్యం వీడాలని, ప్రజలకు జవాబుదారీతనంగా ఉంటూ, ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చే విధంగా అధికారులు పని చేయాలని గళ్లా మాధవి కోరారు. ఆమె వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్, వాటర్ ఏఈ, ఇతర అధికారులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో వనమా నరేంద్ర, ఉప్పుదల సాంబ, సానం రమేష్, మల్లె నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

● పశ్చిమ ఎమ్మెల్యేగా తిరుగులేని మెజారిటీతో గళ్లా మాధవి గెలుపొందడంతో గుంటూరు 38వ డివిజన్ మారుతీ నగర్ శారద రెసిడెన్సీలో స్థానిక మహిళలు విజయోత్సవాలు నిర్వహించారు.

వెండితెర ఘటోత్కచుడు ఎస్వీ రంగారావు

● టీడీపీ నగర డేగల ప్రభాకర్

గుంటూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): వెండితెర ఘటోత్కచుడుగా ఎస్వీ రంగారావు చిరస్థాయిగా నిలిచిపోతారని తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్ అన్నారు. ఎస్వీ రంగారావు జయంతి సందర్భంగా తెలగ అభ్యుదయ సంఘం అధ్వర్యంలో కాపు హాస్టల్లో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సినీ చరిత్రలో నిలిచిపోయే దిగ్గజ నటుల్లో ఎస్వీ రంగారావు ఒకరు అని అన్నారు. వెండితెర మీద నవరసాలు అత్యద్భుతంగా పండించిన గొప్ప నటుడన్నారు. జానపదాలు, పౌరాణికాలు, చారిత్రాత్మకాలు, సాంఘికాలు అన్ని రకాల సినిమాల్లో నటించారన్నారు. ఈ కార్యక్రమంలో బలిశెట్టి విజయ్, రేపల్లె నవీన్, సోదా శివరాం, శేషం సుబ్బారావు, కిరణ్, మాదాసు బలరాం, గోపి, అరిగల రవి, భాస్కర, హాస్టల్ వార్డెన్ రోహిత్ తదితరులు పాల్గొన్నారు.



ఎస్వీ రంగారావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డేగల ప్రభాకర్ తదితరులు

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో స్టేషన్ బెయిల్‌ను రద్దు చేయాలి

● హోం మంత్రి అనితకు మాలమహానాడు నేతల విజ్ఞప్తి

గుంటూరు, జూలై 3 : ఎస్సీ, ఎస్టీ కేసుల్లో నిందితులకు స్టేషన్ బెయిల్ ఇచ్చే విధానాన్ని రద్దు చేయాలని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు గోళ్ళ అరుణ్‌కుమార్, ఆ సంఘం నాయకులు బుధవారం హోం, విపత్తుల శాఖ మంత్రి వంగలపూడి అనితకు విజ్ఞప్తి చేశారు. హోం మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తరువాత ఆమెను అమరావతిలోని కార్యాలయంలో మాలమహానాడు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంతో అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు. రాష్ట్ర ఎంప్లాయిస్ నాయకులు గంధం అంబేద్కర్, శివ తదితరులు పాల్గొన్నారు.



హోం మంత్రి అనితను కలిసి అభినందనలు తెలియజేస్తున్న అరుణ్‌కుమార్ తదితరులు

భారతీయ విద్యా భవన్స్ కార్యదర్శిగా రామచంద్రరాజు



నూతన కార్యదర్శి రామచంద్రరాజుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఉపాధ్యాయులు

గుంటూరు(విద్య), జూలై 3 : కలెక్టర్ బంగ్లా రోడ్డులోని భారతీయ విద్యా భవన్స్‌కు కార్యదర్శిగా పి.రామచంద్రరాజు నియమితులయ్యారు. ఈ మేరకు ముంబాయి జాతీయ విద్యా భవన్స్ కేంద్ర కార్యాలయం నుంచి మంగళవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. రామచంద్రరాజు మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ సూచన ప్రకారం ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, విద్యా వేత్త కేఎం మున్షి 1938లో నాటి బొంబాయి నగరంలోని అందేరిలో మొదటి భారతీయ విద్యా భవన్ కేంద్రాన్ని స్థాపించారని, విద్యా వసతులు లేని నాటి కాలంలో భారతీయ విద్యా భవన్స్ ద్వారా పౌరులకు భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలతో కూడిన మెరుగైన విద్యను అందిస్తున్నారని తెలిపారు. ఉన్నత విలువలతో జీవన ప్రమాణాలు పెంపొందించే విధంగా విద్యను అందిస్తున్నా మని చెప్పారు.

వ్యక్తిత్వ వికాసం పెంపొందించుకోవాలి

గుంటూరు(విద్య), జూలై 3 : విద్యార్థులకు ప్రాథమిక స్థాయి నుంచే వ్యక్తిత్వ వికాసం పెంపొందించేలా యువజన సర్వీసుల శాఖ కృషి చేయడం అభినందనీయమని వ్యక్తిత్వ వికాస నిపుణులు ఎస్. అయ్యప్ప అన్నారు. స్తంభాలగరువులోని మున్సిపల్ కార్పొరేషన్ స్కూల్‌లో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. క్రమశిక్షణ, అంకితభావం విద్యార్థులకు ఎంతో అవసరమని తెలిపారు. పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసరావు, ప్రధాన ఉపాధ్యాయులు, స్టెప్ మేనేజర్ బి.రాధిక తదితరులు పాల్గొన్నారు.

అధికారుల అలసత్వాన్ని క్షమించం

● తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే నసీర్

గుంటూరు, జూలై 3(ఆంధ్రజ్యోతి): పేద ప్రజలు, వారి ఆరోగ్యంపై అశ్రద్ధ వహించే పారిశుధ్య, విద్యుత్ అధికారులను క్షమించనని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ హెచ్చరించారు. నగరంలోని మూడో డివిజన్ బాలాజీనగర్‌లో వున్న రాజీవ్ గృహకల్ప ప్లాట్ల సముదాయాన్ని అధికారులు, కూటమి నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. పది సంవత్సరాలుగా ఎలాంటి అభివృద్ధికి నోచుకోని రాజీవ్ గృహకల్ప అపార్టుమెంట్లను ఆయన పరిశీలించారు. ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ప్లాట్ల వెనుక చెత్తాచెదారం పేరుకుపోయి ఉండడాన్ని గమనించి శానిటరీ అధికారులను మందలించారు. అలాగే విద్యుత్ తీగలు ప్రమాదకరంగా వేలాడుతూ ఉండటం, విద్యుత్ మీటర్లు సరిగా లేకపోవడం, ప్రజలకు తీవ్ర అసౌకర్యంగా ఉండటాన్ని గమనించి విద్యుత్ అధికారులను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. రాజీవ్ గృహకల్పలోని ప్లాట్లకు నిరంతరం తాగునీరు సరఫరా చేయాలని, అంతర్గత రహదారులు వేయాలని, శానిటేషన్ త్వరగా మెరుగుపరచాలని, సీజనల్ వ్యాధులు సోకకుండా చూడాలని నగరపాలక సంస్థ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో నగరపాలక సంస్థ అధికారులు, విద్యుత్, రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ అధికారులు, అల్లం బాజీ, బట్ట రాజా, శ్రీను నాయక్, తెలుగుదేశం పార్టీ జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బాలాజీనగర్‌లో కాలువను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నసీర్

నగరంలో బైక్ ర్యాలీ

ఎన్టీఆర్ భరోసా పింఛన్లు తొలిరోజే నూరుశాతం పంపిణీ చేసిన సందర్భంగా నియోజకవర్గంలో ఎమ్మెల్యే నసీర్ బుధవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. పింఛన్ల పంపిణీకి సహకరించిన టీడీపీ, జనసేన, బీజేపీ నేతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ అభివృద్ధికి చేయూత

గుంటూరు(కార్పొరేషన్), జూలై 3 : గుంటూరు నగరంలో టూ వీలర్స్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ అభివృద్ధికి చేయూతనిస్తామని తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ తెలిపారు. బుధవారం మెకానిక్ డే సందర్భంగా నగరంలోని అసోసియేషన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత ఎమ్మెల్యే చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ, కేక్ కటింగ్ జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మెకానిక్‌లు వృత్తిపరంగా ఎంతో గౌరవంగా ఉంటారని, వారంటే తనకెంతో గౌరవం అని తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు షేక్ ఆసిఫ్, రాష్ట్ర ట్రెజరర్ జుబేరా, గుంటూరు టౌన్ అధ్యక్షులు కడియం రామకృష్ణ యాదవ్, ప్రధాన కార్యదర్శి షేక్ కరిముల్లా, ఉపాధ్యక్షులు షేక్ అస్లాం, షేక్ అమురుద్దీన్, వర్కింగ్ ప్రెసిడెంట్ తోట శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్స్ షాపుల్లో విజిలెన్స్ తనిఖీలు

గుంటూరు సిటీ, జూలై 3 : గుంటూరులోని ఏటుకూరు రోడ్డులో ఉన్న ఫర్టిలైజర్స్ షాపుల్లో విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు బుధవారం తనిఖీలు నిర్వహించారు. గుంటూరు రీజనల్ విజిలెన్సు, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి కె.ఈశ్వరరావు పర్యవేక్షణలో జరిగిన ఈ దాడుల్లో యారా ఫర్టిలైజర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ షాపులో పలు అవకతవకలను గుర్తించారు. స్టాక్ రిజిస్టర్‌లో చూపిన నిల్వలకు, షాపులో ఉన్న నిల్వలకు తేడాలు ఉన్నట్లుగా గుర్తించటంతో పాటు, ధరల పట్టిక అప్‌డేట్ చేసి ఉండలేదని గుర్తించిన అధికారులు చర్యలకు ఉపక్రమించారు. రూ.2 లక్షల విలువ గల ఒక మెట్రిక్ టన్ను ఇంపోర్టెడ్ ఫర్టిలైజర్స్ అమ్మకాలను నిలుపుదల చేస్తూ ఆదేశాలిచ్చారు. ఈ తనిఖీలలో విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ వ్యవసాయ అధికారి కె.రమణ కుమార్, సబ్ ఇన్‌స్పెక్టర్ ఎం.రామచంద్రయ్య, స్థానిక వ్యవసాయ అధికారి బి.గౌతమ్ ప్రసన్న, సిబ్బంది పాల్గొన్నారు.

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో..

జిల్లా వ్యవసాయ అధికారి నున్న వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నగరంలోని పట్నంబజారులో ఉన్న పురుగు మందులు, విత్తనాలు, ఎరువుల షాపుల్లో అధికారులు తనిఖీలు నిర్వహించారు. స్టాక్ రిజిస్టర్లు, నిల్వలను పరిశీలించారు. రూ.లక్ష విలువ చేసే పురుగు మందుల అమ్మకాలు నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ తనిఖీలలో ఏడీ ఎం.సునీల్, ఏవోలు సుబ్రహ్మణ్యం, ఓ.సునీల్ పాల్గొన్నారు.

18 నుంచి లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్

● ఆరోగ్య శాఖ జేడీ దేవసాగర్ వెల్లడి

గుంటూరు (మెడికల్), జూలై 3 : జిల్లాలో కొత్తగా కుష్ఠు వ్యాధి కేసులను గుర్తించేందుకు జూలై 18 నుంచి ఆగస్టు రెండో తేదీ వరకు 14 రోజుల పాటు లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్‌ను నిర్వహించనున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ జాయింట్ డైరెక్టర్ (కుష్ఠు నివారణ విభాగం) డాక్టర్ దేవసాగర్ తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలోని జిల్లా కుష్ఠు నివారణ అధికారి ఛాంబర్‌లో బుధవారం లెప్రసీ విభాగం సిబ్బందితో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో కుష్ఠు వ్యాధిగ్రస్తులకు అందుతున్న సేవల వివరాలను ఆయన సిబ్బందితో చర్చించారు. క్షేత్రస్థాయిలో కొత్తగా కుష్ఠు కేసులను గుర్తించేందుకు పీహెచ్‌సీల్లోని హెల్త్ అసిస్టెంట్లు, ఆశా వర్కర్లు తదితర సిబ్బందికి తగిన శిక్షణ తరగతులు నిర్వహించాలని జాయింట్ డైరెక్టర్ డాక్టర్ దేవసాగర్ పారా మెడికల్ ఆఫీసర్లకు సూచించారు. ప్రస్తుతం జిల్లాలో 67 మంది కుష్ఠు రోగులకు ఉచితంగా మందులు, వైద్యసేవలు అందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లెప్రసీ అధికారి డాక్టర్ దాసరి శ్రీనివాసులు, జిల్లా న్యూక్లియస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ భూక్యా లక్ష్మానాయక్, పారా మెడికల్ ఆఫీసర్ జే.మురళీకృష్ణ, డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్లు బసవయ్య, జోసెఫ్, నాగమల్లేశ్వరరావు, మురళీకృష్ణ, హుస్సేన్, సాంబశివరావు పాల్గొన్నారు.

డెంగీ, మలేరియా, గన్యా జ్వరాలు నివారించాలి

● డీఎంహెచ్‌వో విజయలక్ష్మీ సూచన

గుంటూరు (మెడికల్) జూలై 3: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వర్షాకాలంలో వ్యాపించే మలేరియా, డెంగీ, చికున్ గన్యా జ్వరాలు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్‌వో డాక్టర్ కే.విజయలక్ష్మి తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో బుధవారం మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్లు, ల్యాబ్ టెక్నీషియన్లకు జరిగిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. పంచాయతీలు, మున్సిపాలిటీలతో సమన్వయంగా వ్యవహరించి, పరిశుభ్రతను మెరుగుపర్చుకోవాలని డాక్టర్ విజయలక్ష్మి సూచించారు. ప్రతి శుక్రవారాన్ని డ్రైడేగా పాటించాలని కోరారు. ఓపీకి వచ్చే రోగుల్లో కనీసం 15 శాతం మందికి రక్తపరీక్షలు నిర్వహించాలని ఆమె తెలిపారు. ల్యాబొరేటరీలో కావాల్సిన రీ ఏజెంట్లు, కిట్లు ముందుగానే సమకూర్చుకోవాలన్నారు. రిజిస్టర్లు, రిపోర్టులు అప్‌డేట్‌గా ఉంచుకోవాలన్నారు. కీటక జనిత వ్యాధుల నివారణ చర్యలు చేపట్టటం ద్వారా మలేరియా, డెంగీ కేసులను గణనీయంగా తగ్గించాలని సూపర్‌వైజర్లను ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్లు రాజు నాయక్, ప్రభాకర్‌రెడ్డి, సబ్ యూనిట్ ఆఫీసర్లు దస్తగిరి, ఘంటసాల శ్రీనివాసరావు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

జీఎస్‌టీ వసూళ్ళలో ఉద్యోగులు లక్ష్యాలను అధిగమించాలి

● సీజీఎస్‌టీ గుంటూరు కమిషనర్ నరసింహారెడ్డి

గుంటూరు, జూలై 3 : సీజీఎస్‌టీ వసూళ్ళలో ఉద్యోగులు లక్ష్యాలను అధిగమించేలా పని చేయాలని సెంట్రల్ జీఎస్‌టీ గుంటూరు కమిషనర్ సాధు నరసింహారెడ్డి తెలిపారు. ఒకటో తేదీన నిర్వహించిన జీఎస్‌టీ దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించటంపై పలువురు ఉద్యోగులు, అధికారులు కమిషనర్ నరసింహారెడ్డిని కలిసి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అధికారులు, ఉద్యోగుల సమష్టి కృషితోనే జీఎస్‌టీ వసూళ్ళ లక్ష్యాలను అధిగమించగలమన్నారు. పన్నుల రాబడితోనే దేశ ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఉద్యోగ సంఘాల నాయకులు గాదె శ్రీనివాసరెడ్డి, సీహెచ్ జవహర్‌బాబు, శాఖమూరి శ్రీనివాస్, ప్రశాంత్‌కుమార్, ఈశ్వర్ ఉన్నారు.

రాజధాని పునర్నిర్మాణంపై మైనార్టీల్లో హర్షం

● మైనార్టీ ఆశయసాధన సమితి అధ్యక్షుడు ఎస్‌ఎం షరీఫ్

గుంటూరు, జూలై 3 : రాజధాని పునర్నిర్మాణంపై మైనార్టీల్లో హర్షాతిరేకాలు వెల్లువెత్తుతున్నాయని మైనార్టీ ఆశయసాధన సమితి అధ్యక్షుడు ఎస్‌ఎం షరీఫ్ అన్నారు. ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ గుంటూరు, కృష్ణా జిల్లాల్లో మైనార్టీలు అధికంగా ఉన్నారని, దాదాపు కృష్ణాజిల్లాలో 7 శాతం, గుంటూరు జిల్లాల్లో 12 శాతం ముస్లిం మైనార్టీలు నివసిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాజధానిపై ఇచ్చిన శ్వేత పత్రం ప్రజెంటేషన్ పై షరీఫ్ స్పందించారు. మైనార్టీ యువత తలరాతలు మారనున్నాయని వాళ్లంతా విద్యావంతులుగా వెలుగొందుతారని, ఉపాధి అవకాశాలు సులభంగా దొరుకుతాయని అన్నారు. ప్రత్యేకించి గుంటూరు తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు నసీర్ అహ్మద్ ఆధ్వర్యంలో నియోజకవర్గ దశాదిశ మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో కూడా వివిధ సందర్భాల్లో అమరావతి రాజధానిగా ఉండాలని మా సమితి స్పందించిందని గుర్తు చేశారు.



వావాతో మాట్లాడుతున్న కమిషనర్ కీర్తి చేకూరి

డాక్టర్ వావాతో కమిషనర్ భేటీ

గుంటూరు(కార్పొరేషన్), జూలై 3 : జాతీయ సఫాయి కర్మచారి కమిషన్ సభ్యులు డాక్టర్ పి.పి.వావాతో నగర కమిషనర్ కీర్తి చేకూరి బుధవారం భేటీ అయ్యారు. ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకొని అభినందనలు తెలిపారు. జిల్లాలోని మునిసిపల్ కార్పొరేషన్లు, కౌన్సిళ్లు, మునిసిపాలిటీల కమిషనర్లు, సీఈవోలు, ఇతర సంబంధిత అధికారులతో గురువారం స్థానిక వేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగే సఫాయి కార్మికుల సంక్షేమ సమీక్షా సమావేశం కోసం గుంటూరు నగరానికి వచ్చిన ఆయనను మర్యాద పూర్వకంగా నగర కమిషనర్ కీర్తి చేకూరి కలిశారు.

క్రీడల్లో ఏపీ పోలీస్ ఉత్తమ ప్రతిభ

● అభినందించిన డీజీపీ ద్వారకా తిరుమలరావు

గుంటూరు, జూలై 3 : అస్సాం రాష్ట్రం గౌహతి లో ఆరు రోజుల పాటు జరిగిన 9వ ఆల్ ఇండియా పోలీస్ జూడో క్లస్టర్-2024లో ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ వృత్తి నైపుణ్యంలో ఉత్తమ ప్రతిభ కనబరిచింది. 9 మెడల్స్(ఒక బంగారు, రెండు సిల్వర్, రజత) గెలుచుకున్నారు. ఉత్తమ స్థాయి కనబరిచి స్వర్ణం, కాంస్యం, రజిత పతకాలు సాధించిన ఏపీ పోలీస్ అధికారుల బృందాన్ని బుధవారం ఇక్కడ డీజీపీ ద్వారకా తిరుమలరావు అభినందించారు. ఐజి కే.వి.మోహన్ రావు క్రీడలు నేతృత్వంలోని అధికారుల బృందం ఇందులో పాల్గొన్నారు.

మృతి చెందిన పోలీస్ కుటుంబాలకు చెక్కులు అందజేత

గుంటూరు, జూలై 3 : జిల్లా పోలీస్ డిపార్టుమెంట్‌లో పనిచేస్తూ అనారోగ్యంతో, ప్రమాదవశాత్తూ మరణించిన ఇద్దరు హెడ్ కానిస్టేబుల్స్, ఒక కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు సుమారు 4 లక్షల 50 వేల విలువ గల చెక్కులను ముగ్గురు కుటుంబ సభ్యులకు జిల్లా ఎస్పీ తుషార్ డూడి అందించారు. తుళ్లూరు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తూ అనారోగ్యంతో మే 15న ఖాజా సాహెబ్ మృతి చెందారు. వీరికి రూ.లక్ష డెబ్బై ఐదు వేల చెక్కును మరణించిన హెడ్ కానిస్టేబుల్ ఖాజా సాహెబ్ సతీమణి జానీ బేగంకి ఎస్పీ అందించారు. గుంటూరు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో సునీల్ బాబు మే 27న రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. వారి కుటుంబ సభ్యులకు లక్షా 75 వేల చెక్కులను మరణించిన కానిస్టేబుల్ సునీల్ సతీమణి నాగహన్నకి అందజేసారు. జిల్లాలోని ఏఆర్ విభాగంలో విధులు నిర్వహిస్తూ శ్రీనివాసరావు అనారోగ్యంతో ఫిబ్రవరి 9న మృతి చెందారు. ఏఆర్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు సతీమణి బాలనాగమ్మకి రూ.లక్ష చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ డివిజన్ ఏఎస్పీ నచికేట్ షెల్కి, డీపీవో ఏవో వేంకటేశ్వరరావు, పోలీస్ మినిస్టీరియల్ సిబ్బంది రమాదేవి ఇతర ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

ఉరి వేసుకొని యువకుడి ఆత్మహత్య

గుంటూరు, జూలై 3 : స్థానిక పట్టాభిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని పలకలూరు రోడ్డు కరెంట్ ఆఫీస్ ఎదురు రోడ్డులో గల సాయికృష్ణ నగర్‌కు చెందిన షేక్ రబ్బాని (22) అనే యువకుడు మద్యానికి బానిసై ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పట్టాభిపురం సీఐ విజయ్ చంద్ర కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. సాయికృష్ణనగర్ ఒకటో లైనుకు చెందిన షేక్ నూర్జహాన్ భర్త మద్యానికి బానిసై 12 ఏళ్ల క్రితం అనారోగ్యానికి గురై మృతి చెందాడు. నూర్జహాన్ టైలరింగ్ చేసి కుటుంబాన్ని పోషిస్తోంది. వారికి రబ్బాని, రియాజ్ అనే సంతానం ఉన్నారు. రబ్బాని ఇంటర్‌తో చదువు మానేశాడు. మద్యానికి బానిసై మద్యం తాగేందుకు అవసరమైన డబ్బులు ఇవ్వాలంటూ తల్లిని బెదిరిస్తూ ఉంటుంటాడు. ఈ నెల 2న మద్యం మత్తులో తల్లిని బెదిరించేందుకు రేకుల షెడ్‌లోని ఇనుప రాడ్‌కు చీరతో ఉరి బిగించుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వెంటనే రబ్బానిని కిందకు దించి జీజీహెచ్‌కు తీసుకెళ్లారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. తల్లి నూర్జహాన్ ఫిర్యాదు మేరకు పట్టాభిపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఖైదీలకు చట్టాల పై అవగాహన

గుంటూరు, జూలై 3 : జిల్లా జైలులో నూతన నేర చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినయం బుధవారం ఖైదీలకు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ లీలావతి పాల్గొన్నారు. జిల్లా జైలు సూపరింటెండెంట్ రఘు, జైలర్‌లు బి.తేజేశ్వర్‌రావు, కిరణ్, డిప్యూటీ జైలర్‌లు అశోక్, శ్రీనివాసరావు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ చైర్మన్ మధుబాబు, పారా లీగల్ అడ్వకేట్స్, పారా లీగల్ వలంటీర్లు, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబు పాలనతో రాష్ట్రంలో మైనార్టీలకు స్వర్ణయుగం

● మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి నేత ఫారూఖ్ శుబ్లీ



సమావేశంలో మాట్లాడుతున్న ఫారూఖ్ శుబ్లీ

గుంటూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వాలు మైనార్టీలకిచ్చిన హామీలను అమలుపరిచేలా మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి నిర్విరామ పోరాటం చేస్తూనే ఉంటుందని మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు మొహమ్మద్ ఫారూఖ్ శుబ్లీ అన్నారు మైనారిటి హక్కుల పరిరక్షణ సమితి మహిళా విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా డాక్టర్ షమ సుల్తానా నియమితులైన సందర్భంగా పొన్నూరు రోడ్డులో జరిగిన ఆత్మీయ అభినందన సభలో అయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఫారూఖ్ శుబ్లీ మాట్లాడుతూ మైనార్టీల హక్కుల కోసం అనేక ఏళ్లుగా అంశాల వారీగా ఆయా ప్రభుత్వాలను ప్రశ్నిస్తునే కొనసాగామన్నారు. గత ప్రభుత్వ హయాంలో మైనార్టీలపై జరిగిన ప్రతి దాడిని ప్రశ్నించామన్నారు. వైసీపీ ప్రభుత్వం రంజాన్, షాదీతోఫా, విదేశీ విద్య పథకాలను అమలుచేయకుండా పట్టించుకోని పరిస్థితుల్లో న్యాయపోరాటం ద్వారా సాధించింది మైనారిటి హక్కుల పరిరక్షణ సమితి అని చెప్పడానికి గర్వంగా వుందన్నారు. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన టీడీపీ మైనారిటీల పక్షపాతి అని అన్నారు. సీఎం చంద్రబాబు పరిపాలనలో మైనార్టీలకు స్వర్ణయుగం ప్రారంభమైందన్నారు. తూర్పు ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ కేవలం ప్రజల అభిలాషల మేరకే టీడీపీ ప్రభుత్వం తన పరిపాలన కొనసాగిస్తుందన్నారు. బీజేపీతో దోస్తీలో ఉన్నా టీడీపీ ప్రభుత్వ హయాంలో ముస్లింలు సురక్షితంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నేత నజిరుద్దీన్, న్యాయవాది సలీం పాషా తదితరులు పాల్గొన్నారు.

7న విజ్ఞాన మందిరంలో రామోజీరావు సంస్మరణ సభ

గుంటూరు(కార్పొరేషన్), జూలై 3 : అక్షర యోధుడు రామోజీరావు సంస్మరణ సభ ఈనెల 7న వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరుగుతుందని, సభకు హాజరై నివాళులర్పిద్దామని ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు పిలుపునిచ్చారు. జన చైతన్య వేదిక, ఠాగూర్ మెమోరియల్ థియేటర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం జన చైతన్య వేదిక హాలులో జరిగిన మీడియా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్సీ లక్ష్మణరావు మాట్లాడుతూ రామోజీరావు రైతు కుటుంబంలో జన్మించి, అంచలంచలగా ఎదిగి, 25 వేల మందికి ప్రత్యక్షంగా, మరో 25 వేల మందికి పరోక్షంగా ఉపాధి కల్పించారన్నారు. మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ పద్మవిభూషణ్ రామోజీరావు తెలుగుజాతికి, తెలుగు భాషకు చేసిన కృషి అమోఘమైనదని తెలిపారు. జన చైతన్య సభ అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ రామోజీరావు తాను నమ్మిన ఆశయాలను, గమ్యాలను సాధించడానికి, నిబద్ధతతో, నిజాయితీతో మహోన్నతమైన కృషి చేశారని అన్నారు. ప్రముఖ విద్యావేత్తలు కన్నా మాస్టారు, మేకల రవీంద్రబాబు ప్రసంగిస్తూ జిల్లా, నగరంలోని ఉపాధ్యాయులు ఈనెల 7న జరిగే రామోజీరావు సంస్మరణ సభలో అధిక సంఖ్యలో పాల్గొని నివాళులు అర్పించాలని కోరారు. ఈ సమావేశంలో ఠాగూర్ మెమోరియల్ థియేటర్ ట్రస్ట్ కార్యదర్శి పి.రామచంద్రరాజు, మానవత వ్యవస్థాపక కార్యదర్శి రమణబాబు మాట్లాడారు.

రైల్వే ఉద్యోగులకు ప్రమోషన్లు

● డీఆర్‌ఎం రామకృష్ణ

గుంటూరు, జూలై 3 (ఆంధ్రజ్యోతి): రైల్వేలో ఉద్యోగులు పదవీ విరమణ చేయగానే సీనియారిటీ ప్రకారం వారి స్థానాలను జూనియర్లకు ప్రమోషన్లు కల్పించి భర్తీ చేస్తున్నామని గుంటూరు డీఆర్‌ఎం ఎం.రామకృష్ణ తెలిపారు.

బుధవారం రైల్ వికాస్ భవన్‌లో 14 మంది రైల్వే ఉద్యోగులు పదవీ విరమణ చేయగా వారి వీడ్కోలు కార్యక్రమంలో డీఆర్ ఎం పాల్గొన్నారు. నెల వ్యవధిలో 77 మందికి ఉద్యోగోన్నతి కల్పించడం జరిగిందన్నారు. ప్రమోషన్లు పొందిన ఉద్యో గులు మరింత బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడీఆర్ఎం కే.సైమన్, సీనియర్ డీపీవో షేక్ షహబాజ్ హనూర్, ఏపీవో బాలాజీ నాయక్ పాల్గొన్నారు.

ఐబీపీఎస్ క్లర్క్స్ ఎగ్జామ్ 2024

ముఖ్యమైన పది అంశాలు

వివిధ ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఖాళీగా ఉన్న 6,128 క్లర్క్ పోస్టుల భర్తీకి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలెక్షన్(ఐబీపీఎస్) నోటిఫికేషన్ విడుదల చేసింది. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ మొదలైంది. అర్హులైన అభ్యర్థులు జూలై 21లోపు దరఖాస్తు చేసుకోవాలి. ఈ ప్రక్రియలో ఏయే బ్యాంకులు పాల్గొంటున్నాయి. ఎలా దరఖాస్తు చేసుకోవాలి? దరఖాస్తు చేసే ముందు ఏయే అంశాలను గమనంలోకి తీసుకోవాలి? పరీక్ష విధానం ఎలా ఉంటుంది? ఆఫర్ లెటర్ అందుకున్న తరవాత ఉద్యోగంలో చేరబోయే ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమిటి? వివరాలు చూద్దాం..!



1. ఈ భర్తీ ప్రక్రియలో దేశవ్యాప్తంగా మొత్తం 11 ప్రభుత్వ రంగ బ్యాంకులు పాల్గొంటున్నాయి.
2. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఏదైనా బ్యాచిలర్స్ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. వయసు 20 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి. అంటే 1996 జూలై 1కి ముందు గానీ, 2004 జూలై 1 తరవాత గానీ జన్మించి ఉండకూడదు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం గరిష్ఠ వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.
3. అభ్యర్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి. కంప్యూటర్ ఆపరేషన్స్/లాంగ్వేజ్‌లో సర్టిఫికెట్/డిప్లొమా/డిగ్రీ కోర్సు చేసి ఉండాలి లేదా హైస్కూల్/కాలేజీ స్థాయిలో కంప్యూటర్/ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఒక సబ్జెక్టుగా చదివి ఉండాలి. అభ్యర్థులకు తాము దరఖాస్తు చేస్తున్న ప్రాంతానికి సంబంధించిన అధికార భాషలో తగిన ప్రావీణ్యం ఉండాలి.
4. పైన పేర్కొన్న అన్ని అర్హతలతో పాటు తప్పనిసరిగా ఉండాల్సిన మరో అర్హత హెల్తీ క్రెడిట్ హిస్టరీ(మంచి రుణ చరిత్ర). ఎంపికైన అభ్యర్థులు ఉద్యోగాల్లో చేరే ముందు సంబంధిత బ్యాంకులు తప్పనిసరిగా క్రెడిట్ హిస్టరీ చెక్ చేస్తాయి. కాబట్టి అభ్యర్థులు సిబిల్ స్టేటస్‌ను అప్‌డేట్ చేసుకోవాలి. ఒకవేళ సిబిల్ స్కోరు అప్‌డేట్ కాని పక్షంలో... ఇంతకు ముందే ఏదైనా బ్యాంకు/సంస్థ నుంచి రుణం తీసుకుని చెల్లించిన అభ్యర్థులు.. సదరు బ్యాంక్/సంస్థ నుంచి నో ఆబ్జెక్షన్ సర్టిఫికెట్(ఎన్‌వోసీ)ని తీసుకోవాలి. అలా చేయని పక్షంలో ఇచ్చిన ఆఫర్ లెటర్‌ను బ్యాంక్ క్యాన్సిల్ చేసే ప్రమాదం ఉంటుంది.
5. ఇక పరీక్ష విషయానికొస్తే...ఐబీపీఎస్ క్లర్క్ ప్రిలిమ్స్ ఎగ్జామ్‌ని 100 మార్కులకు నిర్వహిస్తారు. ప్రశ్న పత్రంలో 100 ప్రశ్నలు ఉంటాయి. పరీక్ష వ్యవధి 60 నిమిషాలు. ప్రశ్న పత్రంలో మూడు విభాగాలు ఉంటాయి.

విభాగం	ప్రశ్నలు	మార్కులు	సమయం
ఇంగ్లీష్ లాంగ్వేజ్	30	30	20 నిమిషాలు
న్యూమరికల్ ఎబిలిటీ	35	35	20 నిమిషాలు
రీజనింగ్ ఎబిలిటీ	35	35	20 నిమిషాలు
మొత్తం	**100**	**100**	**60 నిమిషాలు**

6. అభ్యర్థులు ప్రతి సెక్షన్‌లోనూ ఐబీపీఎస్ నిర్దేశించిన కటాఫ్ మార్కుల మేరకు అర్హత సాధించాల్సి ఉంటుంది. ప్రిలిమ్స్ సాధించిన మెరిట్ మేరకు ఆన్‌లైన్ మెయిన్స్ పరీక్షకు అభ్యర్థులను ఐబీపీఎస్ షార్ట్‌లిస్ట్ చేస్తుంది.
7. మెయిన్స్ పరీక్షను 200 మార్కులకు నిర్వహిస్తారు. మొత్తం 190 ప్రశ్నలు ఉంటాయి. పరీక్ష వ్యవధి 160 నిమిషాలు. ప్రశ్న పత్రంలో నాలుగు విభాగాలు ఉంటాయి.

విభాగం	ప్రశ్నలు	మార్కులు
జనరల్/ఫైనాన్షియల్ అవేర్‌నెస్	50	50
జనరల్ ఇంగ్లీష్	40	40
రీజనింగ్ ఎబిలిటీ అండ్ కంప్యూటర్ అప్టిట్యూడ్	50	50
క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్	50	60

8. మొదటి రెండు విభాగాల్లో ప్రతి విభాగానికి 35 నిమిషాలు, తరవాత రెండు విభాగాల్లో ప్రతి దానికి 45 నిమిషాల సమయాన్ని ఐబీపీఎస్ నిర్దేశించింది. ఒక వేళ ఏమైనా మార్పులు చేర్పులు ఉన్నట్లయితే ఐబీపీఎస్ ఆ సమాచారాన్ని తన వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతుంది. కాబట్టి అభ్యర్థులు తరచుగా ఐబీపీఎస్ వెబ్‌సైట్‌ను చెక్ చేస్తూ ఉండాలి. ఇక పరీక్ష విధానానికి సంబంధించిన పూర్తి సమాచారంతో కూడిన ఇన్ఫర్మేషన్ హ్యాండ్ అవుట్‌ను ఐబీపీఎస్ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
9. ఇక్కడ అభ్యర్థులు గమనించాల్సిన మరో ముఖ్య విషయం ఏమిటంటే.. నెగెటివ్ మార్కింగ్ విధానాన్ని ఐబీపీఎస్ అమలు చేస్తుంది. తప్పుగా గుర్తించిన ప్రతి సమాధానానికి నాలుగో వంతు(0.25) మార్క్ కట్ చేస్తుంది. ఒకవేళ అభ్యర్థి సమాధానం గుర్తించకుండా ఖాళీగా వదిలిపెడితే మార్కుల్లో ఎలాంటి కోత ఉండదు
10. అభ్యర్థులు ఐబీపీఎస్ నిర్దేశించిన కనీస మార్కులు(కటాఫ్) తప్పనిసరిగా సాధించాలి. అయితే ఈ కటాఫ్ మార్కులను రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఆ సమయానికి బ్యాంకుల్లో ఉన్న ఖాళీల సంఖ్యను బట్టి ఐబీపీఎస్ నిర్దేశిస్తుంది. ప్రొవిజనల్ అలాట్‌మెంట్ ప్రాసెస్ పూర్తయ్యే వరకూ మెయిన్స్ మార్కులను ఐబీపీఎస్ వెల్లడించదు.

ఖాళీలు ఉన్న బ్యాంకులు

- బ్యాంక్ ఆఫ్ బరోడా
- కెనరా బ్యాంక్
- ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్
- యూకో బ్యాంక్
- బ్యాంక్ ఆఫ్ ఇండియా
- సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
- పంజాబ్ నేషనల్ బ్యాంక్
- యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
- బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర
- ఇండియన్ బ్యాంక్
- పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్

మొత్తం ఖాళీలు: **6,128**
ఆంధ్రప్రదేశ్‌లో: **105**, తెలంగాణలో: **104**
తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు:
తెలంగాణ: హైదరాబాద్, సికింద్రాబాద్, కరీంనగర్.
ఆంధ్రప్రదేశ్: గుంటూరు, విజయవాడ, కర్నూలు, విశాఖపట్నం.

IBPS Institute of Banking Personnel Selection

దిక్సూచి DIKSUCHI

నోయిడాలోని హిందుస్థాన్ కంప్యూటర్స్ లిమిటెడ్(హెచ్‌సీఎల్) టెక్నాలజీస్ - 'టెక్‌బీ' ఎర్లీ కెరీర్ ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. అభ్యర్థులు ఐటీ ఉద్యోగులుగా రాణించేందుకు, అసోసియేట్స్‌గా ఎదిగేందుకు ఈ ప్రోగ్రామ్ తోడ్పడుతుంది. సంస్థ నిర్వహించే కెరీర్ ఆప్టిట్యూడ్ టెస్ట్(హెచ్‌సీఎల్ క్యాట్), వర్సంట్ టెస్ట్, ఇంటర్వ్యూల ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ప్రోగ్రామ్ వ్యవధి ఏడాది. హైదరాబాద్, విజయవాడ సహా నోయిడా, లఖ్‌నవూ, నాగ్‌పూర్, చెన్నైలలో శిక్షణ కేంద్రాలు ఉన్నాయి. ఇంటర్న్‌షిప్ సమయంలో నెలకు రూ.10,000ల స్టయిపెండ్ ఇస్తారు. శిక్షణ పూర్తయిన అభ్యర్థులకు సంస్థలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్/డిజైన్ ఇంజనీర్‌గా ఉద్యోగావకాశం కల్పిస్తారు. ఆసక్తిగలవారు ఉద్యోగం చేస్తూనే బిట్స్ పిలానీ, ఐఐఐటీ కొట్టాయం, అమిటి యూనివర్సిటీ(ఆన్‌లైన్), కేఎల్ యూనివర్సిటీ, శస్త్ర యూనివర్సిటీలలో చదువుకునే అవకాశం ఉంది. సంబంధిత గ్రాడ్యుయేషన్ కోర్సులకయ్యే ఖర్చును నిబంధనల ప్రకారం సంస్థ భరిస్తుంది.

హెచ్‌సీఎల్ టెక్నాలజీస్‌లో టెక్‌బీ ప్రోగ్రామ్



విభాగాలు: డెవలప్ అప్లికేషన్స్, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, కోడింగ్, టెస్టింగ్ ఇంజనీర్, అనలిస్ట్, ప్రొడక్ట్ అండ్ అప్లికేషన్, డిబగ్గింగ్ బగ్స్ అండ్ రన్నింగ్ డయాగ్నస్టిక్స్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ అప్లికేషన్స్, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, డిజైన్ ఇంజనీర్, ప్రొడక్ట్ అండ్ అప్లికేషన్ డిజైన్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మేనేజ్‌మెంట్, వెబ్ సర్వర్ డెప్లాయ్‌మెంట్, ప్రాసెస్ ఆటొమేషన్, సెక్యూరిటీ పాలసీ ఇంప్లిమెంటేషన్

ప్రోగ్రామ్ వివరాలు: దీనిని హైబ్రిడ్(ఆన్‌లైన్ సెషన్స్, తరగతి గది బోధన) విధానంలో నిర్వహిస్తారు. ఇందులో మొదట ఐటీ ఫౌండేషన్ అంశాలు బోధిస్తారు. ఐటీ ఫండమెంటల్స్, ఐటీ ప్రొఫెషనల్స్‌కు అవసరమయ్యే అంశాలు వివరిస్తారు. తరవాత ట్రెయినింగ్ ఫర్ జాబ్ సెషన్స్ ఉంటాయి. ఇందులో జాబ్ బేస్డ్ లెర్నింగ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, సిమ్యులేషన్స్, కేస్ బేస్డ్ ప్రాక్టికల్ కరిక్యులమ్, పీర్ బేస్డ్ డిస్కషన్స్, లైఫ్ కోచెస్ టూల్స్ తదితర అంశాల్లో శిక్షణ ఇస్తారు. సంస్థకు చెందిన గ్లోబల్ ప్రాజెక్ట్‌లలో ఇంటర్న్‌షిప్ పూర్తిచేయాల్సి ఉంటుంది. ప్రోగ్రామ్‌కు సంబంధించిన స్టడీ మెటీరియల్‌ను సంస్థ అందిస్తుంది. అభ్యర్థులు సమయానుసారం అసెస్‌మెంట్‌లు, అసైన్‌మెంట్‌లు సబ్మిట్ చేయాలి.

అర్హత: గుర్తింపు పొందిన బోర్డు నుంచి కనీసం 75 శాతం మార్కులతో ఇంటర్/పన్నెండో తరగతి /తత్సమాన పరీక్ష (2023/2024) ఉత్తీర్ణులైనవారు దరఖాస్తు చేసుకోవచ్చు. ఐటీ విభాగాలకు మేథమెటిక్స్/బిజినెస్ మేథమెటిక్స్ ఒక సబ్జెక్ట్‌గా చదివి ఉండాలి. ఇందులో కనీసం 60 శాతం మార్కులు తప్పనిసరి. ఐఐటీ జేఈఈ మెయిన్ 2023లో కనీసం 80 పర్సంటైల్ సాధించిన అభ్యర్థులు హెచ్‌సీఎల్ కెరీర్ ఆప్టిట్యూడ్ టెస్ట్(హెచ్‌సీఎల్ క్యాట్) రాయనవసరం లేదు. వీరిని నేరుగా వర్సంట్ టెస్ట్, ఇంటర్వ్యూలకు అనుమతిస్తారు.

ఎంపిక ప్రక్రియ: అభ్యర్థులు ముందుగా కెరీర్ ఆప్టిట్యూడ్ టెస్ట్(హెచ్‌సీఎల్ క్యాట్) రాయాల్సి ఉంటుంది. దీనిని ఆన్‌లైన్ మోడ్‌లో నిర్వహిస్తారు. ఇందులో క్వాంటిటేటివ్ రీజనింగ్(మేథమెటిక్స్), లాజికల్ రీజనింగ్ సంబంధిత ప్రశ్నలు అడుగుతారు. ఇంటర్ స్థాయిలో ప్రశ్నలు ఉం టాయి. ఇందులో అర్హత సాధించిన అభ్యర్థులను వర్సంట్ టెస్ట్‌కు పిలుస్తారు. ఇందులో స్పోకెన్ ఇంగ్లీష్, లాంగ్వేజ్ స్కిల్స్ పరీక్షిస్తారు. తరవాత ఫేస్ టు ఫేస్ ఇంటరాక్షన్ విధానంలో ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హులను ఎంపిక చేస్తారు.

ఉన్నత విద్యావకాశాలు: హెచ్‌సీఎల్ టెక్‌బీ ప్రోగ్రామ్ పూర్తి చేసిన అభ్యర్థులు ఉద్యోగంలో చేరిన తరవాత ఆసక్తి మేరకు పై చదువులు చదువుకోవచ్చు. శస్త్ర యూనివర్సిటీలో మూడేళ్ల బీసీఏ, రెండేళ్ల ఎంసీఏ/ఎమ్మెస్సీ డేటా సైన్స్; బిట్స్ పిలానీలో నాలుగేళ్ల బీఎస్సీ(డిజైన్ అండ్ కంప్యూటింగ్), వర్క్ ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ ప్రోగ్రామ్‌లు(బీటెక్, ఎంటెక్, బీఎస్సీ, ఎమ్మెస్సీ); అమిటి యూనివర్సిటీ(ఆన్‌లైన్)లో మూడేళ్ల వ్యవధి గల బీకాం/బీసీఏ/బీబీఏ/బీఎస్సీ, రెండేళ్ల ఎంబీఏ/ఎంసీఏ; కేఎల్ యూనివర్సిటీలో మూడేళ్ల బీసీఏ; ఐఐఐటీ కొట్టాయంలో ఆరేళ్ల ఇంటిగ్రేటెడ్ ఎంటెక్ కోర్సుల్లో చేరవచ్చు.

- దరఖాస్తు ఫీజు లేదు
- **వెబ్‌సైట్:** hcltechbee.com

'దిక్సూచి' వెబ్ పేజీలో..
సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.
లేదా ఈ కింది యూఆర్‌ఎల్
https://ejyothy.com/DurXispలో
చదవండి.

నవ్య | చిత్రజ్యోతి

ట్రయాంగిల్ క్రైమ్ ఎంటర్‌టైనర్



ఎఫ్ 2, ఎఫ్ 3 చిత్రాల సూపర్ హిట్ కాంబో విక్టరీ వెంకటేశ్, దర్శకుడు అనిల్ రావిపూడి, దిల్ రాజు హ్యాట్రిక్ ఇవ్వడం కోసం మళ్లీ చేతులు కలిపారు. దిల్ రాజు సమర్పణలో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బేనరుపై శిరీష్ నిర్మించే ఈ చిత్రం షూటింగ్ బుధవారం రామానాయుడు స్టూడియోలో ప్రారంభమైంది. వెంకటేశ్, మీనాక్షి చౌదరిపై చిత్రీకరించిన ముహూర్తపు షాట్‌కు నిర్మాత సురేశ్‌బాబు కెమెరా స్విచ్ ఆన్ చేయగా, మరో నిర్మాత అల్లు అరవింద్ తొలి క్లాప్ ఇచ్చారు. సీనియర్ దర్శకుడు రాఘవేంద్రరావు గౌరవ దర్శకత్వం వహించారు. మరో దర్శకుడు వంశీ పైడిపల్లి స్క్రిప్ట్ అందజేశారు. హీరో, అతని మాజీ ప్రేయసి, భార్య.. ఈ మూడు పాత్రల మధ్య తిరిగే ట్రయాంగిల్ క్రైమ్ ఎంటర్‌టైనర్ ఇదని దర్శకనిర్మాతలు చెప్పారు. ఈ సినిమాలో వెంకటేశ్ సరసన మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేశ్ నటిస్తున్నారు. ఉపేంద్ర లిమాయే. రాజేంద్రప్రసాద్, సాయికుమార్, నరేశ్, వి.టి. గణేశ్, మురళీధర్ గౌడ్, పమ్మి సాయి, ఆనంద్‌రాజ్, చైతన్య జొన్నలగడ్డ, మహేశ్ బాలరాజ్ ఇతర ముఖ్య తారాగణం. ఈ చిత్రానికి సంగీతం: భీమ్స్ సిసిరోలియో, ఫొటోగ్రఫీ: సమీర్ రెడ్డి, ఎడిటింగ్: తమ్మిరాజు, సహ రచయితలు: ఎస్.కృష్ణ, జి.ఆదినారాయణ.

లేడీ క్యారెక్టర్‌లో విశ్వక్‌సేన్

సినిమా సినిమాకు వైవిధ్యమైన కథాంశాలను ఎంచుకుని మెప్పిస్తున్న విష్వక్‌సేన్.. లేడీ క్యారెక్టర్‌లో కనిపించనున్న చిత్రం 'లైలా'. అయితే ఇందులో ఆయన సినిమా మొత్తం ఇదే గెటప్‌లో ఉంటారా.. కేవలం కొద్ది సేపు మాత్రమే ఈ లుక్‌లో కనిపిస్తారా అనేది సినిమా రిలీజ్ అయ్యేవరకు వేచి చూడాల్సిందే. ఫస్ట్ లుక్‌తోనే విపరీతమైన బజ్‌ను క్రియేట్ చేసిన ఈ 'లైలా' క్యారెక్టర్



థియేటర్లలోకి వచ్చాక ఎలాంటి సంచలనాలు సృష్టిస్తుందో అని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ రొమాంటిక్ యాక్షన్ ఎంటర్టైనర్‌కు రామ్‌నారాయణ్ దర్శకత్వం వహిస్తున్నారు, సాహు గారపాటి నిర్మిస్తున్నారు. బుధవారం ఈ సినిమాని ప్రారంభించి ఇందులో విష్వక్‌సేన్ పోషించే 'లైలా' 'ఐ' లుక్‌ను విడుదల చేశారు. ముహూర్తపు సన్నివేశానికి దర్శకుడు కె. రాఘవేంద్రరావు క్లాప్ ఇవ్వగా, దర్శకుడు హరీశ్ శంకర్ కెమెరా స్విచ్చాన్ చేశారు. వెంకట సతీశ్‌కిలారు, జెమిని కిరణ్ స్క్రిప్ట్‌ను అందించారు. ఈ సినిమాలో కథానాయికగా ఆకాంక్ష శర్మ నటిస్తోంది. ఈ చిత్రానికి ఎడిటర్: అన్వర్ అలీ, డీఓపీ: రిచర్డ్ ప్రసాద్, సంగీతం: జిబ్రాన్.

ఆగస్టులో సెట్స్‌పైకి



'కల్కి 2898 ఏడీ' చిత్రం సూపర్‌హిట్ అయిన ఆనందంలో ఉన్న ప్రభాస్ అభిమానులకు మరో తీపి కబురు. ఆయన కథానాయకుడిగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కిన 'సలార్' ఫ్రాంచైజీలో వస్తున్న 'సలార్ 2' చిత్రం సెట్స్ పైకి వెళ్లేందుకు సిద్ధమైందని సమాచారం. ఆగస్టు 10 నుంచి ప్రశాంత్ నీల్ చిత్రీకరణ కొనసాగించేందుకు సన్నాహాలు చేస్తున్నారట. 15 రోజుల పాటు సాగే ఈ షెడ్యూల్‌లో ప్రభాస్, పృథ్వీరాజ్‌పై భారీ యాక్షన్ సీక్వెన్స్‌ను తెరకెక్కించనున్నారని తెలుస్తోంది. 'కల్కి 2898 ఏడీ' విడుదలవ్వడంతో ప్రభాస్ కూడా 'సలార్ 2' పై దృష్టి పెట్టనున్నారు. ఈ చిత్రం 2025లో ప్రేక్షకుల ముందుకు రానుంది. 'సలార్' తొలి భాగం సూపర్ హిట్‌గా నిలిచిన విషయం తెలిసిందే. మేకర్స్ ఈ చిత్రానికి కొనసాగింపుగా 'సలార్: శౌర్యాంగపర్వ' పేరుతో రెండో భాగాన్ని ప్రకటించారు. అయితే తొలిభాగాన్ని తెరకెక్కించే సమయంలోనే రెండో భాగానికి సంబంధించి దాదాపు 20 శాతం చిత్రీకరణ పూర్తి చేసినట్లు తెలుస్తోంది. శ్రుతీహాసన్ కథానాయికగా నటిస్తుండగా, హోంబలే ఫిల్మ్స్ నిర్మిస్తోంది.

చౌకీదార్ చిత్రీకరణ మొదలు



పృథ్వీ అంబర్ కథానాయకుడిగా నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'చౌకీదార్' చిత్రీకరణ బుధవారం ప్రారంభమైంది. బెంగళూరులోని బండే మహంకాళి ఆలయంలో పూజా కార్యక్రమాలతో చిత్రీకరణ ప్రారంభించారు. నిర్మాత కల్లహళ్లి చంద్రశేఖర్ క్లాప్ ఇచ్చారు. కీలకపాత్ర పోషిస్తున్న సాయికుమార్ కెమెరా స్విచ్చాన్ చేశారు. ఈ చిత్రంలో ధన్యా రామ్‌కుమార్ కథానాయికగా నటిస్తున్నారు. చంద్రశేఖర్ బండియప్ప దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'ఈ చిత్రంలో పృథ్వీ యాక్షన్ రోల్ చేస్తున్నారు. ఆయన పాత్ర కొత్త తరహాలో ఉండబోతోంది. తన పాత్రలో వైవిధ్యం చూపేందుకు ఆయన చాలా కష్టపడుతున్నారు. పృథ్వీ అంబర్ మాట్లాడుతూ 'ఒక్క రోజులో టీజర్‌ను చిత్రీకరించాం. చాలా సరదాగా అనిపించింది. ఈ చిత్రంలో చాలా జీవిత అనుభవాలు ఉన్నాయి. మంచి ఫ్యామిలీ ఎలిమెంట్స్ కథలో ఉన్నాయి' అన్నారు. సాయికుమార్ మాట్లాడుతూ 'నాకు చాలా సంతోషంగా ఉంది. వచ్చే ఏడాది 50 ఏళ్లు పూర్తవుతున్నాయి. చౌకీదార్ కథ ఎమోషనల్ డ్రామా. ఇది చాలా మంచి సబ్జెక్ట్' అన్నారు. 'ఇది చక్కని ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. షూటింగ్ త్వరలో ప్రారంభమౌతుంది. పలు భాషల్లో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నామని నిర్మాత చెప్పారు. సచిన్ బస్రూర్ సంగీతాన్ని అందిస్తున్నారు.

సైకో స్టోరీ



రక్షిత్ అట్లూరి హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'ఆపరేషన్ రావణ్'. న్యూ ఏజ్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా దర్శకుడు వెంకట సత్య తెలుగు, తమిళ భాషల్లో రూపొందిస్తున్నారు. రాధిక శరత్‌కుమార్ ఓ ముఖ్య పాత్ర పోషిస్తున్న ఈ చిత్రాన్ని ధ్యాన్ అట్లూరి నిర్మిస్తున్నారు. సంగీర్తన విపిన్ హీరోయిన్. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని ఆగస్టు 2న విడుదల చేయనున్నట్లు నిర్మాత ప్రకటించారు. ఈ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్ పై 'ఎ సైకో స్టోరీ' అని క్యాప్షన్ పెట్టారు. యాక్షన్ సీక్వెన్స్‌లోని హీరో రక్షిత్ స్టిల్‌తో డిజైన్ చేసిన ఈ పోస్టర్ ఆసక్తికరంగా ఉంది. ఈ చిత్ర విజయంపై యూనిట్ కాన్ఫిడెంట్‌గా ఉంది. చరణ్‌రాజ్, కాంచి, రాకెట్ రాఘవ, రఘు కుంచె, విద్యాసాగర్, టీవీ 5 మూర్తి, కార్తీక్ తదితరులు నటించిన ఈ చిత్రానికి మాటలు: లక్ష్మీ లోహిత్ పూజారి, సంగీతం: శరవణ వాసుదేవన్, ఫొటోగ్రఫీ: నాని చమిడిశెట్టి, ఎడిటింగ్: సత్య గిద్దుటూరి , ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: శ్రీపాల్ చొల్లేటి.

తెలుగు అభిమానుల్ని మిస్ అవుతున్నా



నటి రకుల్ ప్రీత్ సింగ్ 'భారతీయుడు 2' చిత్రంతో ప్రేక్షకులను పలకరించడానికి సిద్ధమయ్యారు. 12న విడుదలవుతున్న ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఇన్‌సాగ్రామ్‌లో 'అస్క్ మీ ఎనీథింగ్' సెషన్ నిర్వహించారు. ఇందులో అభిమానులతో పలు విషయాలను ఆమె షేర్ చేసుకున్నారు.

'టాప్ డైరెక్టర్ శంకర్ సినిమాలో నటించడం నా అదృష్టం. ఆయనతో పనిచేయాలనే కోరిక ఈ సినిమాతో నెరవేరింది. ఈ సినిమా విడుదల కోసం చాలా ఆతృతగా ఎదురుచూస్తున్నాను. ఆయన తెరపై సృష్టించే క్యారెక్టర్స్ అద్భుతంగా ఉంటాయి. సెట్‌లో ఆయన ఆలోచనలు, దర్శకత్వ పటిమను చూసి ఆశ్చర్యపోయేదాన్ని. ఈ సినిమా షూటింగ్ సమయంలో ఆయన నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నాను. తెలుగులో నటించి చాలా కాలమైంది. తెలుగు అభిమానుల్ని మిస్ అవుతున్నా. ప్రస్తుతం తెలుగులో సినిమా చేయడానికే కొన్ని కథలు వింటున్నా. నచ్చిన స్క్రిప్ట్ దొరగ్గానే నటిస్తాను" అని చెప్పారు.

ఇది మనందరి కథ



నివేద థామస్, ప్రియదర్శి, విశ్వదేవ్, గౌతమి, భాగ్యరాజా ప్రధాన పాత్రలు పోషించిన చిత్రం '35 చిన్న కథ కాదు'. విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే కథ ఇది. హృదయాలను కదిలించే భావోద్వేగాలతో దర్శకుడు నందకిశోర్ ఈ సినిమాను రూపొందించారు. ఆగస్టు 15న ఈ చిత్రం విడుదలవుతున్న సందర్భంగా బుధవారం టీజర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నిర్మాతల్లో ఒకరైన రానా దగ్గుబాటి మాట్లాడుతూ 'నందు ఈ కథ చెప్పినప్పుడు నాకు నేను గుర్తుకు వచ్చాను. నా కోసం అమ్మ పడిన కష్టం స్ఫురణకు వచ్చింది. ఇది మన అందరి కథ. చాలా మంది లైఫ్ ఇలాగే ఉంటుంది. కమర్షియల్ సినిమాలు చాలా వస్తుంటాయి కానీ ఇటువంటి చిత్రాలు చాలా అరుదు. నివేదకి కథ నచ్చితే ఆ కథతోనే ఉంటుంది. సినిమా బాగా రావడానికి ఎంతో సపోర్ట్ చేస్తుంది. అందరికీ కనెక్ట్ అయ్యే సినిమా ఇది' అన్నారు. 'నా కెరీర్‌లో బెస్ట్ అంతా రామానాయుడు స్టూడియోలోనే జరిగింది. ఇండస్ట్రీకి వచ్చిన తర్వాత నాకు రానా మొదట పరిచయమయ్యారు. నా కెరీర్‌లో చాలా స్పెషల్ ఫిల్మ్ '35.. చిన్న కథ కాదు'. ఇందులో మదర్ రోల్ పోషించా. ఇంతవరకూ నేను చేసిన పాత్రలకు చాలా భిన్నమైంది' అన్నారు. మనసుని కదలించే సినిమా ఇదని నటుడు విశ్వదేవ్ చెప్పారు. ఈ సినిమాను రానా నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్లారని చిత్ర నిర్మాత సృజన్ యరబోలు చెప్పారు. ఇది చిన్న సినిమా కాదనీ.. చాలా పెద్ద సినిమా అని ఆయన తెలిపారు.

ఆ సమయం వస్తే నేనే చెప్తా



'రన్ రాజా రన్' చిత్రంతో తెలుగుతెరకు పరిచయమయ్యారు సీరత్‌కపూర్. చాలా గ్యాప్ తర్వాత 'మనమే' చిత్రంలో ఓ ప్రత్యేక పాత్రలో మెప్పించారు. నటిగా, గాయినిగా రాణిస్తోన్న సీరత్.. ఈ మధ్య లవ్‌లో పడ్డారని.. అమన్ సింగ్ అనే నటుడితో డేటింగ్‌లో ఉన్నారంటూ రూమర్స్ వస్తున్నాయి. ఈ విషయమై ఓ విలేఖరి ఆమెను ప్రశ్నించగా.. ఇలా సమాధానమిచ్చారు. 'ప్రస్తుతం నా ఫోకస్ అంతా కెరీర్, ఫ్యామిలీ పైనే ఉంది. నేను ఏ విషయాన్ని దాచుకునే వ్యక్తిని కాదు. ఒకవేళ నా వ్యక్తిగత జీవితం గురించి మీ అందరికీ ఏ విషయమైనా తెలియాల్సిన సమయం వస్తే నేనే ముందుగా చెప్తాను. సినిమాల ఎంపికలో నా మనసు మాట వింటా. సినిమాల్లో నేను పోషించే పాత్రలు చాలా బాగుంటాయని అభిమానులు ప్రశంసిస్తుంటారు. అది నాకెంతో ఆనందాన్నిస్తుంది. ఈ ప్రశంసలు.. గుర్తింపు.. నేను పోషించే పాత్రలను మరింతగా ఆచితూచి ఎంచుకునేలా చేస్తాయి' అని చెప్పారు. రకుల్ ప్రీత్‌సింగ్ సోదరుడిగా ఇండస్ట్రీలో అడుగుపెట్టిన అమన్.. నటుడిగా సినిమాల్లో పలు సినిమాల్లో నటించారు. సీరత్ కపూర్ ఆలపించిన 'ఆవో నా' పాటలో సీరత్‌తో కలసి నటించారు. ఈ పాటలో వారిద్దరి కెమెస్ట్రీ అందరినీ ఆకట్టుకుంది.

ఆకట్టుకునే అన్నాచెల్లెళ్ల కథతో



అన్నాచెల్లెళ్ల అనుబంధం నేపథ్యంలో ఇంటిల్లిపాదిని ఆకట్టుకునే గ్రామీణ కథాంశంతో రూపొందుతున్న చిత్రం 'చిట్టి పొట్టి'. భాస్కర గ్రూప్ ఆఫ్ మీడియా బేనర్‌పై భాస్కర్ యాదవ్ దాసరి స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్నారు. రామ్ మిట్టకంటి, పవిత్ర, కస్వి ప్రధాన పాత్రల్లో నటించారు. త్వరలోనే ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవలే చిత్రబృందం గ్లింప్స్‌ను విడుదల చేసింది. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ 'కుటుంబ అనుబంధాల నేపథ్యంలో ఈ చిత్రం రూపొందుతోంది. ఒక ఆడబిడ్డకు పుట్టింటిపై ఉన్న మమకారాన్ని తెలిపే చిత్రమిది. మహిళల గొప్పతనం నేపథ్యంలో కథ సాగుతుంది. ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులకు కనెక్ట్ అవుతుందని చెప్పారు. కాంతమ్మ, ఆచారి, హర్ష కీలకపాత్రలు పోషించిన ఈ చిత్రానికి సంగీతం: శ్రీ వెంకట్, సినిమాటోగ్రఫీ: జోషీ, ఎడిటర్: బాలకృష్ణ బోయ

'చిత్రజ్యోతి'లో మరిన్ని ఆసక్తికర కథనాల కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్‌ఎల్ https://ejyothy.com/gt8lkfR లో చదవండి.



జిల్లా వైద్యశాల రోడ్డులో అన్నక్యాంటీన్ వద్ద ఆక్రమణలు తొలగించిన ప్రాంతం

వైద్యశాల రోడ్డులో ఆక్రమణల తొలగింపు

తెనాలి, మారీసుపేట జులై 3: స్థానిక జిల్లా ప్రభుత్వ వైద్యశాల వద్ద మరలా ఏర్పాటు చేసిన ఆక్రమణలను అధికారులు తొలగించారు. వైద్యశాల ఎదుట ఆక్రమణలతో వైద్యశాలకు వచ్చే రోగులు, సహాయకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న విషయంపై ఆంధ్రజ్యోతి దినపత్రికలో సోమవారం మూణాళ్ల ముచ్చటగా ఆక్రమణల తొలగింపు అని ప్రచురితమైనది. కథనానికి స్పందించిన అధికారులు ఆక్రమణలను తొలగించారు. ఈ సందర్భంగా ఆంధ్రజ్యోతికి పట్టణ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

కొనసాగుతున్న ఆక్రమణల తొలగింపు

తెనాలి, మారీసుపేట జులై 3: పట్టణంలో మున్సిపల్ కమిషనర్ శేషన్న పర్యవేక్షణలో మున్సిపల్ అధికారులు ఆక్రమణల తొలగింపు కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. బుర్రిపాలెం రోడ్డులో బుధవారం డ్రెయిన్లపై ఆక్రమణలను మున్సిపల్ అధికారులు తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంలో కొంతమంది ఆక్రమణదారులు మున్సిపల్ సిబ్బందితో వివాదానికి దిగారు. పోలీసు సిబ్బంది చొరవతో వివాదం సద్దుమణిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బి శేషన్న మాట్లాడుతూ పట్టణంలో ప్రభుత్వ స్థలాలు, ప్రధాన రహదారులు, డ్రెయిన్లను ఆక్రమణలు చేయరాదని హెచ్చరించారు. ప్రధాన రహదారులను ఆక్రమించి వ్యాపారాలను నిర్వహిస్తున్న దుకాణాలను త్వరలోనే తొలగిస్తామని చెప్పారు. డ్రెయిన్లపై ఆక్రమణలను తొలగించి సిల్ట్‌ను తొలగించారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఈ నాగభూషణం, మున్సిపల్ సిటీ ప్లానర్లు సుబ్బారావు, సుధాకర్, టీపీఎస్ సునీల్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు రామచంద్రరావు, శ్రీనివాసరావు, అనూష, సిబ్బంది, పట్టణ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

టూ వీలర్స్ మెకానిక్‌ల దినోత్సవం



కేక్ కట్ చేస్తున్న ఎంవీఐ రాఘవరావు, ఏఎంవీఐ మధుసూధనరావు తదితరులు

తెనాలి అర్బన్, మారీసుపేట, జూలై 3: ఐతానగర్ నన్నపనేని సీతారామయ్య కళ్యాణ మండపంలో బుధవారం టూ వీలర్స్ మెకానిక్స్ డే నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ కరీముల్లా అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో మోటార్ వాహన తనిఖీ అధికారులు రాఘవరావు, మధుసూధనరావులు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మెకానిక్‌ల సంక్షేమం కోసం ప్రభుత్వం ఇచ్చే పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మోటార్ వాహన చట్టం గురించి వివరించారు. అనంతరం మెకానిక్‌లు తమకు శిక్షణ ఇచ్చిన గురువులను సన్మానించారు. పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన మెకానిక్‌ల పిల్లలకు సంఘం మాజీ అధ్యక్షుడు అడపా వెంకట లక్ష్మీ సంపత్ రాయుడు నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో రమేష్, నందు, వెంకటేశ్వరావు, పొడుగు బ్రహ్మం, చింతలూరి సూర్యనారాయణ, సత్యం తదితరులు పాల్గొన్నారు.

మంత్రి నాదెండ్లకు అభినందనలు

తెనాలి, మారీసుపేట జులై 3: రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి విజయలక్ష్మి మర్యాదపూర్వకంగా కలసి అభినందించారు. స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో మంగళవారం రాత్రి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కూటమి పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి విజయలక్ష్మి సిబ్బందితో కలసి పుష్పగుచ్ఛంను అందించి అభినందలు తెలిపారు. ఈ సందర్భంగా మనోహర్ ఆమెతో వైద్యశాఖకు సంబంధించిన పలు అంశాలపై చర్చించి, జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా డీపీఎంయూ డాక్టర్ చుక్కా రత్నమన్మోహన్, జిల్లా ఉపవైద్య ఆరోగ్యాధికారి డాక్టర్ ఈరుగుల అన్నపూర్ణ, వివిధ ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు వేముల ప్రియాంక, సుబ్బారావు, హనీఫ్, మౌనిక కుమార్, మహిత, దేవికావాణి, కిషోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భరణి నక్షత్ర దోష నివారణ హోమం

తెనాలి, మారీసుపేట జులై 2: స్థానిక గంగానమ్మపేటలోని శ్రీవిద్యాపీఠంలో శ్రీ సాలిగ్రామ మఠం ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రజ్ఞానంద సరస్వతి (బాలస్వామి) పర్యవేక్షణలో శ్రీనవగ్రహ సహిత శ్రీనక్షత్ర సంపూర్ణ శాంతి హోమ పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మంగళవారం 20వ రోజు భరణి, కృత్తిక నక్షత్రం వారితో హోమాలను, యజ్ఞ పూజలను నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన

తెనాలి అర్బన్, జూలై 3: చెంచుపేటలోని నారాయణ స్కూల్‌లో బుధవారం విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆర్ఐ పూర్ణిమ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి ఒక మొక్కనాటి సంరక్షించాలన్నారు. దేశంలో అడవులు అంతరించిపోవడం వల్ల కలిగే నష్టాలను వివరించారు. పర్యావరణ పరిరక్షణ ప్రాణాళికబద్ధంగా జరగకపోతే జీవవైవిధ్యం దెబ్బతింటుందన్నారు. విద్యార్థులు తమ ఇంటి పరిసరాలలో మొక్కలు నాటేందుకు ప్రతి విద్యార్థికి మొక్కలు పంపిణీ చేశారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ కోరుతూ ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, ఏవో ధనలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హోంమంత్రిని కలిసిన మా ఏపీ ప్రతినిధులు

తెనాలి అర్బన్, జూలై 3: హోంమంత్రి వంగలపూడి అనితను మా ఏపీ ప్రతినిధులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. సినీ దర్శకుడు దిలీప్‌రాజా నిర్మిస్తున్న చిత్రానికి సంబంధించిన కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఆమెను ఆహ్వానించామని తెలిపారు. రాష్ట్ర పౌర సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, ఎంపీ చంద్రశేఖర్‌లతో మాట్లాడి కార్యక్రమాలను చర్చించి వివరాలు తెలియజేస్తామన్నారు. ఆయనతో పాటు నటుడు ప్రసాద్, సహదర్శకుడు వెంకి పాల్గొన్నారు.

స్కౌట్ విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం

పొన్నూరు టౌన్, జూలై 3: పట్టణంలోని నిడుబ్రోలు జిల్లా పరిషత్ హైస్కూల్ భారత సౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు బుధవారం సర్టిఫికెట్లను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శివలక్ష్మి అందచేశారు. ఇటీవల జరిగిన రాజ్య పురస్కార టెస్టింగ్ క్యాంప్‌లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్‌నజీర్ సంతకాలతో జారీచేసిన సర్టిఫికెట్లను ఈ సందర్భంగా అందించారు. కార్యక్రమంలో జిల్లా ట్రైనింగ్ కమిషనర్ తాటి నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సంగంజాగర్లమూడి సెంటర్ మలుపులో, బ్రిడ్జి సమీపంలో, సంగంజాగర్లమూడి - అంగలకుదురు రోడ్డులో ప్రమాదకరంగా ఉన్న గోతులు



అంగలకుదురు వద్ద గుంతను తప్పిస్తూ వాహన చోదకుల తిప్పలు, సంగంజాగర్లమూడి కల్వర్ట్ వద్ద, కొలకలూరు సెంటర్ వద్ద ప్రమాదకరంగా ఉన్న గోతులు

అధ్వానంగా తెనాలి - గుంటూరు రోడ్లు

- గరువుపాలెం నుంచి చెంచుపేట, ఖాజీపేట - నందివెలుగు వరకు అడుగడుగునా గోతులమయం
- ఐదేళ్ల వైసీపీ పాలనలో కనీస మరమ్మతులు కరవు
- ప్రమాదాలబారిన వాహన చోదకులు
- రాత్రి సమయంలో మరీ నరకం

తెనాలి రూరల్, జూలై 3: నిత్యం వేలాది మంది ప్రమాణించే తెనాలి - గుంటూరు రోడ్లు ప్రమాదకరంగా తయారయ్యాయి. ఎక్కడచూసినా రోడ్డుకు వాడిన కంకర, తారు, ఇతర మెటీరియల్ విడిపోయి గోతులమయంగా ప్రమాదకంగా ఉంది. గత వైసీపీ ఐదేళ్ల పాలనలో ఈ రోడ్డుకు కనీస మరమ్మతులు కూడా చేపట్టకపోవడంతో వానలకు, ఎండలకు, అధిక లోడ్‌తో వచ్చే వాహనాలతో రోడ్డు పూర్తిగా దెబ్బతింది. తెనాలి నుంచి గుంటూరుకు తెనాలి- నందివెలుగు- కొలకలూరు - హఫ్‌పేట మీదుగా ఒక మార్గం, మరొకటి తెనాలి - అంగలకుదురు - సంగంజాగర్లమూడి వంటి రోడ్డు మార్గం. ఈ మార్గంలో ప్రతి రోజు ద్విచక్రవాహనం మొదలుకుని భారీ వాహనాలు సైతం రాకపోకలు సాగిస్తుంటాయి. ఇవికాక అనారోగ్యసమస్యలతో బాధపడే రోగులను సైతం తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు, లేదా గుంటూరు సమగ్ర వైద్యశాలకు తరలించాలన్నా 108 వాహనాలు, ఇతర అంబులెన్స్‌లు కూడా ఈ రెండు మార్గాల నుంచే రాకపోకలు సాగించాల్సి ఉంది. అయితే ఈ ప్రధాన రహదారులు ప్రస్తుతం గతుకులమయంగా మారింది. తెనాలి నుంచి వ్యవసాయ మార్కెట్, జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు చేరేందుకు ఉన్న ప్రధాన రహదారులు ప్రమాదకరమైన గోతులతో నిండి ఉన్నాయి. రోగులు వైద్యశాలకు వెళ్లే క్రమంలో ద్విచవాహనాలు ప్రమాదాలకు గురౌతున్నాయి. దీనికితోడు అత్యవసర చికిత్సకు వెళ్లే 108 వాహనాలు సైతం ఆ గుంతలో చిక్కుకుని కుదింపుతో ముందుకు సాగుతున్నాయి. ఇక వ్యవసాయ మార్కెట్ నుంచి అంగలకుదురు వరకూ రోడ్డుకు రాళ్లులేచి అక్కడక్కడా గుంతలు ఏర్పడ్డాయి. అక్కడి నుంచి సంగంజాగర్లమూడి చేరేందుకు ఉన్న రోడ్డు అత్యంత ప్రమాదకరంగా మారింది. సంగంజాగర్లమూడి సెంటర్ మలుపులో ఓ మాదిరి గుంత ఏర్పడి రోడ్డు సైతం కోసుకుపోతుంది. ఇక తెనాలి - నందివెలుగు రోడ్డులో కొలకలూరు వెళ్లే మార్గంలో రైల్వే బ్రిడ్జ్ సమీపం నుంచి గుంతలు ఏర్పడ్డాయి. బ్రిడ్జి దిగిన తరువాత జూబ్లీస్కూల్ సమీపానికి వచ్చేసరికి అనేక పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి రోడ్డు సైతం కనిపించని పరిస్థితి. కొలకలూరు సెంటర్‌లో నాలుగు రోడ్ల కూడలి వద్ద కూడా దాదాపుగా ఇదే పరిస్థితి. అక్కడి నుంచి ఖాజీపేట చేరేందుకు వెళ్లే రోడ్డులో కొలకలూరి పీహెచ్‌సీ నుంచి గుంతలయమంగా ఉన్న రోడ్డును చూస్తే వాహనదారులు బెంబేలెత్తాల్సిందే. ఆ రెండు రోడ్లపై ప్రయాణించే వాహనదారులు గుంతల తప్పించే క్రమంలో వాహనదారులు నియంత్రణ కోల్పోయి ప్రమాదాల బారిన పడుతున్నారు. రాత్రివేళ వాహనాలతో వచ్చేవారు గుంతలు కన్పించక ప్రమాదాలకు గురవుతున్నారు. గత ఐదేళ్లలో ఆ రోడ్లపై అనేకమంది మృతి చెందారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో చెప్పనవసరంలేదు. వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసిన విషయాన్ని దృష్టిలో ఉంచుకున్న వాహనదారులు, ప్రజలు కనీసం ప్రమాదకరంగా ఉన్న ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి మరమ్మతులైనా చేపట్టాలని పలువురు కోరుతున్నారు.



నందీశ్వరస్వామికి అభిషేక పూజల్లో అర్చకులు, భక్తులు

నందీశ్వరస్వామికి అభిషేకం

తెనాలి రూరల్, జూలై 3: పట్టణంలోని చినరావూరులో కొలువుదీరి ఉన్న బాలాత్రిపుర సుందరీ సమేత సోమేశ్వరస్వామి వారి ఆలయంలో నందీశ్వర స్వామివారికి అభిషేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అమావాస్యకు ముందు వచ్చే త్రయోదశిని పురస్కరించుకుని ఆలయ అర్చక స్వాములు భక్తుల సహకారంతో నందీశ్వర స్వామివారికి ఆవుపాలు, గంధం, పసుపు, కుంకుమ ఇతర పూజా ద్రవ్యాలతో అభిషేకపూజలు జరిపారు. పెద్ద సంఖ్యలో పరిసర ప్రాంతాల భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. నందీశ్వర స్వామివారికి అభిషేకాలు జరపడం ద్వారా పలుదోషాలు తొలగి సంతోషకరమైన జీవితం ప్రాప్తిస్తుందని ఆలయ అర్చకస్వామి తెలిపారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

సకాలంలో కౌలు రైతుకార్డులందించండి

• తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి

తెనాలి రూరల్, జూలై 3: మండలంలోని పంటభూములు కౌలుకు సాగుచేసే రైతులను గుర్తించి వారికి సకాలంలో కౌలు రైతు కార్డులను అందించాలని తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. బుధవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్వోలు, వీఏఏ, ఇతర వ్యవసాయ సిబ్బందితో కౌలు రైతులకార్డుల మంజూరుపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానుందని కౌలు భూముల్లో పంటలు సాగుచేపట్టే రైతులను గుర్తించి వారికి త్వరితగతిన కార్డులు అందేలా చూడాలన్నారు. వ్యవసాయశాఖ, వీఆర్వోలు సమన్వయంగా పనిచేసి అర్హత ఉన్న ప్రతి కౌలు రైతుకు కార్డులందించి ప్రభుత్వం నుంచి వచ్చే పథకాల లబ్ధిని పొందేలా బాధ్యతగా పనిచేయాలని ఆయన సూచించారు. మండల వ్యవసాయాధికారి జి.ప్రేమసాగర్, పలుగ్రామాల వీఆర్వోలు, వీఏఏలు తదితరులు పాల్గొన్నారు.

కళాకారులకు పెన్షన్లు ఇవ్వాలి

తెనాలి అర్బన్, జూలై 3: కళాకారులందరికి పెన్షన్లు ఇవ్వాలని ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఆర్.రామారావు విజ్ఞప్తిచేశారు. సీపీఐ కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ, రంగస్థల కళలను నమ్ముకుని ఎంతోమంది జీవిస్తున్నారని, ఆధునిక కాలంలో వారికి తగిన ఆదరణ లేకుండా పోయిందన్నారు. ప్రభుత్వం వారికి ఆదుకునేందుకు ముందుకు రావాలన్నారు. సమాజాన్ని చైతన్యపరుస్తూ ఎన్నో నాటికలు, జానపద కళా రూపాలను ప్రదర్శిస్తున్నారని చెప్పారు. కళాకారులకు గతంలో రైల్వేలో రాయితీలు ఇచ్చేవారని, వాటిని పునరుద్ధరించాలని కోరారు. కార్యక్రమంలో బొల్లిముంత కృష్ణ, నీలాంబరం, మాణిక్యరావు, జయలక్ష్మి, విజయదుర్గా పాల్గొన్నారు.

వడ్లమూడిలో పారిశుధ్య సమస్యలు

చేబ్రోలు, జూలై 3: మండల పరిధిలోని వడ్లమూడిలో పారిశుధ్య సమస్యలు తలెత్తుతున్నాయి. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో పారిశుద్యానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం చెబుతుంటే అధికారులు మాత్రం మీన మేషాలు లెక్కిస్తున్నారు. వడ్లమూడిలో గ్రామానికి తాగు నీరు సరఫరాచేసే రక్షిత తాగునీటి పథకం గత కొన్ని నెలలుగా శుభ్రంచేసిన దాఖలాలు లేవు. అసలే నీటి కాల్యుష్యం ఏర్పడి పలు ప్రాంతాలో డయేరియా వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. అప్రమత్తంగా ఉండాల్సిన అధికారులు ఆ వైపు కన్నెత్తికూడ చూడటంలేదు. తాగునీటి ట్యాంక్ శుభ్రపరచకపోవటం వల్ల లోపల నాచు పేరుకుపోయి ఆ నీటినే ప్రజలకు సరఫరా చేస్తున్నారు. గ్రామంలో ఎటు చూసినా చెత్తకుప్పలే దర్శనం ఇస్తున్నాయి. పంచాయతీ అధికారులను గ్రామస్థులు సంప్రదిస్తే పంచాయతీలో నిధులు ఉండటం లేదని నిర్లక్షపు వైఖరి అలంభిస్తున్నారని గ్రామస్థులు వాపోతున్నారు. ప్రజారోగ్యానికి పెనుముప్పు వాటిల్లకముందే తాగునీటి ట్యాంక్‌ను శుభ్రం చేయాలని క్లోరినేషన్ చేసిన నీటిని ప్రజలకు సరఫరా చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.



సంగీత ఉత్సవాల్లో కీర్తనలు ఆలపిస్తున్న గాయకులు

సీతారామ గానసభ సంగీత ఉత్సవాలు ప్రారంభం

తెనాలి అర్బన్, జూలై 3: తెనాలి సీతారామ గానసభ ఆధ్వర్యంలో సంగీత ఉత్సవాలు బుధవారం ప్రారంభించారు. పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో బుధవారం నుంచి శుక్రవారం వరకు మూడు రోజుల పాటు సంగీత ఉత్సవాలు జరుపుతారు. గానసభ అధ్యక్షురాలు పిరాట్ల వెంకటరమణి మాట్లాడుతూ, 70 ఏళ్ల క్రితం సంగీత విద్వాంసుడు నారుమంచి సుబ్బారావు సీతారామ గానసభను ఏర్పాటు చేశారని చెప్పారు. హైదరాబాద్ గాయకుడు కమలారమణి, ముత్తుస్వామి, త్యాగరాజ కీర్తనలు ఆలపించారు. నందకుమార్, రామకృష్ణ వాయిద్య సహకారం అందించారు. కార్యక్రమంలో హరిబాబు శాస్త్రి, సుబ్బారావు, సాయి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో

స్టేషన్ బెయిల్‌ను రద్దు చేయాలి

• హోం మంత్రి అనితకు మాలమహానాడు నేతల విజ్ఞప్తి

గుంటూరు, జూలై 3: ఎస్సీ, ఎస్టీ కేసుల్లో నిందితులకు స్టేషన్ బెయిల్ ఇచ్చే విధానాన్ని రద్దుచేయాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు గోళ్ళ అరుణ్‌కుమార్, ఆ సంఘం నాయకులు బుధవారం హోం, విపత్తుల శాఖ మంత్రి వంగలపూడి అనితకు విజ్ఞప్తి చేశారు. హోం మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తరువాత ఆమెను అమరావతిలోని కార్యాలయంలో మాల మహానాడు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంతో అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరితగతిన పూర్తిచేయాలని కోరారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు. రాష్ట్ర ఎంప్లాయీస్ నాయకులు గంధం అంబేద్కర్, శివ తదితరులు పాల్గొన్నారు.

7న రామోజీరావు సంస్మరణ సభ

గుంటూరు (కార్పొరేషన్), జూలై 3: అక్షర యోధుడు రామోజీరావు సంస్మరణ సభ ఈ నెల 7న వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరుగుతుందని ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు పిలుపునిచ్చారు. జన చైతన్య వేదిక, ఠాగూర్ మెమోరియల్ థియేటర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం జన చైతన్య వేదిక హాలులో జరిగిన మీడియా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్సీ లక్ష్మణరావు మాట్లాడుతూ రామోజీరావు రైతు కుటుంబంలో జన్మించి, అంచలంచెలుగా ఎదిగి, 25వేల మందికి ప్రత్యక్షంగా, మరో 25 వేల మందికి పరోక్షంగా ఉపాధి కల్పించారన్నారు. మాజీమంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ పద్మవిభూషణ్ రామోజీరావు తెలుగుజాతికి, తెలుగు భాషకు చేసిన కృషి అమోఘమైనదన్నారు. జన చైతన్య సభ అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ రామోజీరావు తాను నమ్మిన ఆశయాలను, గమ్యాలను సాధించడానికి, నిబద్ధతతో, నిజాయితీతో మహోన్నతమైన కృషి చేశారని అన్నారు. ప్రముఖ విద్యావేత్తలు కన్నా మాస్టారు, మేకల రవీంద్రబాబు ప్రసంగిస్తూ జిల్లా, నగరంలోని ఉపాధ్యాయులు ఈ నెల 7న జరిగే రామోజీరావు సంస్మరణ సభలో అధిక సంఖ్యలో పాల్గొని నివాళులు అర్పించాలని కోరారు. సమావేశంలో ఠాగూర్ మెమోరియల్ థియేటర్ ట్రస్ట్ కార్యదర్శి పి.రామచంద్రరాజు, మానవత వ్యవస్థాపక కార్యదర్శి రమణబాబు మాట్లాడారు.

రైల్వే ఉద్యోగులకు ప్రమోషన్లు: డీఆర్ఎం రామకృష్ణ

గుంటూరు, జూలై 3 (ఆంధ్ర జ్యోతి): రైల్వేలో ఉద్యోగులు పదవీ విరమణ చేయగానే సీనియారిటీ ప్రకారం వారి స్థానాలను జూనియర్లకు ప్రమోషన్లు కల్పించి భర్తీ చేస్తున్నామని గుంటూరు డీఆర్ఎం ఎం.రామకృష్ణ తెలిపారు. బుధవారం రైల్ వికాస్ భవన్‌లో 14మంది రైల్వే ఉద్యోగులు పదవీ విరమణ చేయగా వారి వీడ్కోలు కార్యక్రమంలో డీఆర్ఎం పాల్గొన్నారు. నెల వ్యవధిలో 77మందికి ఉద్యోగోన్నతి కల్పించడం జరిగిందన్నారు. ప్రమోషన్లు పొందిన ఉద్యోగులు మరింత బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఏడీఆర్ఎం కే.సైమన్, సీనియర్ డీపీవో షేక్ షహబాజ్ హనూర్, ఏపీవో బాలాజీ నాయక్ పాల్గొన్నారు.

నేడు విద్యాసంస్థల బంద్‌కు ఎస్ఎఫ్ఐ పిలుపు

పొన్నూరు టౌన్, జూలై 3: పొన్నూరు పట్టణ, మండలంలోని విద్యాసంస్థలకు గురువారం మూసివేయాలని బంద్‌కు పిలుపు ఇచ్చినట్లు స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జిల్లా కార్యదర్శి ఎం.కిరణ్ బుధవారం తెలిపారు. దేశవ్యాప్త విద్యా సంస్థల బంద్‌లో భాగంగా ఈ బంద్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ కోరుతూ ఈ బంద్ చేపట్టినట్లు ఎస్ఎఫ్ఐ నాయకులు తెలిపారు. విద్యా సంస్థల నిర్వాహకులు పాఠశాల్లో విద్యాసంస్థలను మూసివేసి బంద్‌కు సహకరించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు విజ్ఞప్తి చేశారు.

రోడ్డు ప్రమాదంలో ఆర్టీసీ డ్రైవర్ మృతి



మృతిచెందిన ఏడుకొండలు

కొల్లిపర, జూలై 3: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని సిరిపురం అడ్డరోడ్డు సమీపంలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం కొల్లిపరకు చెందిన చీమలదిన్నె ఏడుకొండలు (44) ఆర్‌టీసీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. బుధవారం ద్విచక్రవాహనంపై తెనాలి నుంచి కొల్లిపర వస్తుండగా సిరిపురం సమీపంలో ద్విచక్రవాహనం గుంతలోపడి అదుపుతప్పి జారి కింద పడ్డాడు. దీంతో ఏడుకొండలు తలకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు ఈ విషయాన్ని 108కి తెలియజేయడంతో సిబ్బంది వచ్చి పరిశీలించి ఏడుకొండలు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని రోడ్డు ప్రమాదాన్ని పరిశీలించి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి ఏడుకొండలు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.



పాతరెడ్డిపాలెంలో నేను బడికి పోతా కార్యక్రమం నిర్వహిస్తున్న అధికారులు

పాఠశాలల్లో డ్రాపౌట్లు తగ్గించాలి: ఎంఈవో

చేబ్రోలు, జూలై 3: పాఠశాలల్లో డ్రాపౌట్లను తగ్గించాలని మండల విద్యాశాఖ అధికారి రాయల సుబ్బారావు అన్నారు. పాతరెడ్డిపాలెంలో బుధవారం నేను బడికి పోతా ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో గతేడాది విద్యను అభ్యసించి ఈ ఏడాది పాఠశాలకు రాని చిన్నారులను గుర్తించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ప్రభుత్వం ఉద్యోగుల సాయంతో బడి బయట బాలలను బడిలో చేర్పించాలని సూచించారు. విద్యార్థులకు అందచేసే స్టూడెంట్ కిట్లు, పౌష్టికాహారం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వీవీఐటీ కళాశాలలో పర్డ్యూ యూనివర్శిటీ 'ఎపిక్స్'



ప్రసంగిస్తున్న ప్రొఫెసర్ డాక్టర్ విలియం వోక్స్

పెదకాకాని, జూలై 3: అమెరికాకు చెందిన పర్డ్యూ యూనివర్శిటీలో ప్రారంభించిన 'ఎపిక్స్' కార్యక్రమాన్ని వీవీఐటీ కళాశాలలో బుధవారం నిర్వహించారు. ఎపిక్స్ కార్యక్రమంలో భాగంగా పర్డ్యూ యూనివర్శిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ విలియమ్ వోక్స్ వీవీఐటీ కళాశాలను సందర్శించి విద్యార్థులు, అధ్యాపకులతో ఇంటరాక్షన్ నిర్వహించారు. ఈ సందర్భంగా విలియమ్ వోక్స్ విద్యార్థులకు ఎపిక్స్ కార్యక్రమం గురించి వివరించారు. ఇంజనీరింగ్ విదార్థుల ప్రతిభను ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిటీలలో మంచికోసం వినియోగించేలా ఈ కార్యక్రమం రూపొందించబడినదన్నారు. సాంకేతిక వినియోగం ద్వారా ప్రపంచ సవాళ్ల అధిగమించేలా విద్యార్థులలో నైపుణ్యాలను పెంపొందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా 10 విద్యాలయాలు ఎంపిక కాగా అందులో వీవీఐటీ కళాశాల ఒకటి కావడం విశేషం అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా వీవీఐటీ విద్యార్థులు, పర్డ్యూ యూనివర్శిటీ విద్యార్థులు కలసి పర్యావరణం, మానవసేవలు, విద్యా సంబంధిత అంశాల సమస్యల పరిష్కారానికి డిజైన్ థింకింగ్ ద్వారా పరిష్కారాలను రూపొందిస్తారని తెలిపారు. విద్యార్థులలో సేవాగుణం, మంచిని పెంచే 'ఎపిక్స్' కార్యక్రమంలో భాగమైన విలియమ్ వోక్స్ను వీవీఐటీ ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వై.మల్లికార్జున రెడ్డి, అకడమిక్ డీన్ కె.గిరిబాబు, అధ్యాపకులు పాల్గొన్నారు.

586 బస్తాల పసుపు విక్రయం

దుగ్గిరాల, జూలై 3: స్థానిక పసుపు మార్కెట్ యార్డులో బుధవారం జరిగిన వేలంలో 586 బస్తాల పసుపును రైతులు వ్యాపారులకు విక్రయించారు. కొమ్ములు, కాయ ఒకేధరలు పలికాయి. క్వింటాల్‌కు కనిష్ఠ ధర రూ.12,100 గరిష్ఠధర రూ.13,600, మోడల్‌ధర రూ.13,270 పలికాయి.